J/NELLORE/003/21-23 R.N.I.No.25359/74 పేజీలు : 16
THE BEST TELUGU WEEKLY OF NELLOREANS

కాంచీపురం పెరుమాళ్ శిల్క్స్
ఉమెన్ • మెన్ • కిడ్స్
అన్నమయ్య సర్కిల్, మినీ బైపాస్ రోడ్, నెల్లూరు. ఫోన్: 0861 2357999

# లాయర్

సంపుటి : 43 సంచిక : 28 15.12.2023, శుక్రవారం వెల : రూ. 5 /- వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంపాదకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

డిసెంబర్ 15న
శుభారంభం
ఉ.10:14 ని.లకు



విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు, జగద్గురు శంకరాచార్య, సాంప్రదాయ
శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారి
మంగళాశీర్వచనములతో




ఆత్మీయ అతిధులు

శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు
వ్యవసాయ శాఖ మంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్

శ్రీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారు, నెల్లూరు ఎంపీ

శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, రాజ్యసభ సభ్యులు

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు
నెల్లూరు, రూరల్ ఎమ్మెల్యే

డా. శ్రీ పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ గారు
నెల్లూరు నగర ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు

శ్రీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు
శాసనమండలి సభ్యులు, ఆంధ్రప్రదేశ్

శ్రీమతి ఆనం అరుణమ్మ గారు
జడ్పీ ఛైర్మన్, నెల్లూరు

శ్రీమతి పొట్లూరి స్రవంతి గారు
నెల్లూరు నగర మేయర్

శ్రీ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ గారు
నెల్లూరు, నగర డిప్యూటీ మేయర్

శ్రీ జనాబ్ ఖలీల్ అహ్మద్ గారు
నెల్లూరు నగర డిప్యూటీ మేయర్

శ్రీ ముక్కాల ద్వారకానాథ్ గారు
అధ్యక్షులు ఆర్యవైశ్య మహాసభ, ఆంధ్రప్రదేశ్

శ్రీ సత్యకుమార్ గారు
బి.జె.పి, జాతీయ కార్యదర్శి

శ్రీ నాగారెడ్డి హరి కుమార్ రెడ్డి గారు
ప్రధాన కార్యదర్శి సింహపురి వైద్య సేవాసమితి
(జయ భారత్ హాస్పిటల్స్)

శ్రీ K.R. నాగరాజన్ గారు
ఫౌండర్ & ఛైర్మన్ రామ్‌రాజ్ కాటన్

పెళ్లి పెద్ద
పెరుమాళ్
నవ్యాంధ్రలో అతిపెద్ద వెడ్డింగ్ మాల్..!

కాంచీపురం
పెరుమాళ్
శిల్క్స్
ఉమెన్ • మెన్ • కిడ్స్
అన్నమయ్య సర్కిల్, మినీ బైపాస్ రోడ్, నెల్లూరు.



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబుని ఇటీవల హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న కర్ణాటక టిడిపి కో-ఆర్డినేటర్ రావి మోహన్‌చౌదరి.

# లోక్ అదాలత్‌లో నెల్లూరే ఫస్ట్

## • ఒకేరోజున 3014 కేసుల పరిష్కారం

లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించడంలో ఉమ్మడి నెల్లూరుజిల్లా అగ్రగామిగా అందరి అభినందనలు అందుకుంది. ఇటీవల జిల్లా జడ్జి..జిల్లా న్యాయసేవాధికార సంస్థ యామిని ఆధ్వర్యంలో ఈనెల 9న జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో అత్యధికంగా 3014 కేసులు పరిష్కారం కావడం విశేషం. దీంతో రాష్ట్రంలోనే ఈ కేసుల పరిష్కారంలో జిల్లా ప్రథమస్థానంలో నిలిచింది. నెల్లూరు నగర కోర్టు పరిధిలో 1501 కేసులు, గూడూరులో 344, ఆత్మకూరులో 331, కోవూరులో 269, కావలిలో 158, ఉదయగిరిలో 109, వెంకటగిరిలో 95, కోటలో 42, నాయుడుపేటలో 87, సూళ్ళూరుపేటలో 78 కేసుల వంతున పరిష్కారమయ్యాయి. అందుకోసం నెల్లూరు నగరంలో 8 లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటుచేసి



సంబంధిత న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, ఇతర అధికారులతో కేసులను పరిష్కరించారు. రాజీకి యోగ్యమైన పలు సివిల్, క్రిమినల్ కేసులతో పాటు వాహన ప్రమాదాలకు సంబంధించిన కేసులు, కుటుంబ వివాదాలు, విద్యుత్, బ్యాంక్‌లు, ఫైనాన్స్ తదితర రంగాలకు చెందిన కేసులు పరిష్కారమయ్యాయి. దీంతో కక్షిదారుల్లో సంతోషం వ్యక్తమైంది. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కన్వీనర్.. సీనియర్ సివిల్‌జడ్జి వాణి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. కేసుల పరిష్కారంలో తూర్పుగోదావరి జిల్లా (2425 కేసులు) ద్వితీయ స్థానంలో నిలవగా, కృష్ణాజిల్లా (2099 కేసులు) తృతీయస్థానం సాధించింది.

# తుఫాన్ బాధితులకు రెడ్‌క్రాస్ సాయం



ఇటీవల విరుచుకుపడిన మిచౌంగ్ తుఫాన్ బాధితులకు రెడ్‌క్రాస్ నెల్లూరుజిల్లా శాఖ తనవంతు చేయూత అందించింది. నెల్లూరు నగరంలోని 45వ డివిజన్‌లో బాధితులకు నిత్యావసర సామగ్రితో పాటు టార్పాలిన్ పట్టలు, వంటపాత్రలను రెడ్‌క్రాస్ ఛైర్మెన్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కోశాధికారి సురేష్‌కుమార్, మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్, మలిరెడ్డి కోటారెడ్డి, సురేష్, ఎంవి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పథకాలతోనే ప్రజలకు సంక్షేమం



ప్రధాని మోడీ పేదల అభ్యున్నతికి అనేక పథకాలు ప్రవేశపెట్టారని, ఆ సంక్షేమ పథకాలు పేదవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటున్నాయని, ముఖ్యంగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర పేరుతో అమలుచేస్తున్న పలు ప్రగతి కార్యక్రమాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యుడు రఘురామయ్య ఆకాంక్షించారు. ఇటీవల ఆయన కొడవలూరు మండలంలోని తలమంచి, దామేగుంట ప్రాంతాల్లో ప్రజలకు 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర'లోని విశిష్టతలను వివరించారు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే ఆ పథకాల అమలుకు నాయకులు, అధికారులు కృషి చేయాలని, ప్రతి పథకం ప్రజలకు చేరేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ముక్కు రాధాకృష్ణగౌడ్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

### తైక్వాండో పోటీల్లో సత్తా చాటిన..

# అదాని స్కూల్ విద్యార్థులు



జాతీయ స్థాయిలో ఈనెల10న బెంగుళూరులో జరిగిన తైక్వాండో పోటీల్లో నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలోని అదాని వరల్డ్‌స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారు. అత్యుత్తమ ప్రతిభతో రాణించి బంగారు, వెండి, కాంశ్య పతకాలు సాధించి జిల్లాపేరు మారుమోగించారు. ఈ పోటీల్లో 8 రాష్ట్రాల నుంచి సుమారు 1800 మందికి పైగానే క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలు హోరాహోరీగా జరిగాయి. అదాని వరల్డ్ స్కూల్ నుంచి ఈ పోటీల్లో పాల్గొన్న అయిదుగురు విద్యార్థులు పోటీలో మెరుపులు మెరిపించారు. అండర్-14 విభాగంలో లాస్యప్రియ పాల్గొని 44 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించి అందరి ప్రశంసలందుకుంది. అదేవిధంగా, అసువినేష్ 61 కేజీల విభాగంలో బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. వీరిద్దరితోపాటు సోమిని, గురుత్తమ్‌లు రజత పతకాలు, ప్రణయ్ కాంశ్య పతకం సాధించడం విశేషం. విజేతలను అదాని కృష్ణపట్నం పోర్టు సీఇఓ జీజే రావు, కార్పొరేట్ వ్యవహారాల అధిపతి జి.వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ సిరియాళ సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

### మాలకొండకు..

# రూ. 9.72 లక్షల ఆదాయం

కందుకూరు నియోజకవర్గం వలేటివారిపాళెం మండలంలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాలకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి 9.72,660 రూపాయలు ఆదాయం లభించింది. గత శనివారం ఒక్కరోజులోనే భక్తులు సమర్పించిన కానుకలు, ఆలయ ప్రత్యేకదర్శన టిక్కెట్లు, ప్రసాదాల విక్రయం తదితరాల ద్వారా ఆలయానికి ఈ రాబడి వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్ కేబీ శ్రీనివాసరావు తెలిపారు.

### వరి రైతులకు

# సబ్సిడీ విత్తనాలు

మిచౌంగ్ తుఫాన్‌లో నష్టపోయిన ముత్తుకూరు మండలంలోని రైతులకు మండల వ్యవసాయ అధికారిణి జ్యోత్స్న ఆధ్వర్యంలో ఇటీవల వరి విత్తనాలను సబ్సిడీపై అందజేశారు. ఈ మండలంలో సుమారు 5వేల ఎకరాల్లో వారి నారుమడులు నీట మునిగాయని అంచనా. దీంతో ప్రభుత్వం మొదటి విడతగా పంపిణీచేసిన 7 క్వింటాళ్ళ విత్తనాలను రైతులకు ఇచ్చారు. వీటిలో కేఎన్ఎం 1638 రకం వరి విత్తనాలు, ఎన్ఎల్ఆర్ 34449 రకం విత్తనాలు ఉన్నాయి. 80 శాతం సబ్సిడీపై వాటిని అందజేయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

### గుండెపోటుతో

# పోస్టుమాస్టర్ కన్నుమూత



మర్రిపాడు మండలంలోని ఖాదర్‌వ్లార్ గ్రామంలో పోస్టుమాస్టర్‌గా పనిచేస్తున్న రామాయణం శ్రీకాంత్(57) ఇటీవల గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన అస్వస్తులు కాగానే నెల్లూరులోని ఓ ఆసుపత్రికి వెంటనే తరలించి చికిత్సలు అందించినా ప్రయోజనం లేకపోయింది. దీంతో కుటుంబసభ్యులు శోకసాగరంలో మునిగిపోయారు. అనంతరం, ఆయన భౌతికకాయానికి ఆయన స్వస్థలమైన ఖాదర్‌పూర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు.

# ప్రతి ఇంటికీ అయోధ్య అక్షింతలు



జనవరి 1వ తేది నుంచి జిల్లాలో ప్రతి ఇంటికి అయోధ్య అక్షింతలను అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర జనసంపర్క్ అభియాన్ జిల్లా సహప్రముఖ్ కోటా సురేంద్రరెడ్డి చెప్పారు. ఇటీవల ఆయన కావలి వెంగళరావునగర్‌లో ఉన్న శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో అయోధ్య అక్షింతలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయోధ్య శ్రీరామాలయంలో జనవరి 22వ తేదీన శ్రీరామచంద్రునికి ప్రాణప్రతిష్ట జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంతో పవిత్రమైన అయోధ్య అక్షింతలు, అయోధ్య నమూనా చిత్రంతో పాటు ఆహ్వానపత్రం కూడా అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సంఘటనా కార్యదర్శి కె.సంజీవరెడ్డి, జిల్లా ధర్మప్రచార ప్రముఖులు అళహరి సుబ్రహ్మణ్యం, కావలి నగర అధ్యక్షుడు వేదగిరి సూర్యనారాయణాచార్యులు, కార్యదర్శి లోకేశ్వరరెడ్డి, ఇంటూరి రమణయ్య, ప్రభాకర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

## - సీడీపీఓ అన్నపూర్ణ

నెల్లూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఐసీడీఎస్ సీడీపీఓ అన్నపూర్ణ ఒక ప్రకటనలో తెలపారు. నెల్లూరు నగరంలో అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు 1, మరో 10 హెల్పర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 10వ తరగతి పాసై జులై 1 నాటికి 21 నుంచి 31 ఏళ్ల వయసు కలిగిన స్థానిక వివాహితలు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఆమె తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఆయా వార్డు సచివాలయాల్లో ఆన్‌లైన్‌లో ఈనెల 19వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు ఐసీడీఎస్ సీడీపీఓ కార్యాలయంలోను, వార్డు సచివాలయాల్లోను ఆమేరకు నోటీసు బోర్డుల్లో వివరాలను పొందుపరిచామని ఆమె పేర్కొన్నారు.

# 'విశ్వోదయ' ఆధ్వర్యంలో.. పేదలకు బియ్యం వితరణ



కావలిలోని డిఆర్ (డా. దొడ్ల రామచంద్రారెడ్డి) విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో ఈనెల10న వెంగళరావు నగర్‌లో నివాసం ఉంటున్న 60 మంది నిరుపేద వృద్ధులకు 60వేల రూపాయల విలువ చేసే బియ్యాన్ని, నిత్యావసర సరుకులను అందించారు. విశ్వోదయ విద్యాసంస్థ వ్యవస్థాపకులు డా. దొడ్ల రామచంద్రారెడ్డి పేదలకు విద్యనందించేందుకు విద్యాలయాలు స్థాపించారని, ఆయన కుమారులు వినయ్‌కుమార్‌రెడ్డి- విద్యాధర్‌కుమార్‌రెడ్డిలు తమ తండ్రి ఆశయాల బాటలో నడుస్తూ, డా. డిఆర్ పేరుమీద సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మేఘనాథ్ చౌదరి ప్రశంసించారు. ఈ సేవా కార్యక్రమాల్లో విద్యార్థులను కూడా భాగస్వాములను చేసి వారిలో సేవాస్ఫూర్తి నింపుతున్నారని కొనియాడారు. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, సేవాసమితి ఛైర్‌పర్సన్ దొడ్ల ఆదిలక్ష్మి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లారి రామకృష్ణ, సతీష్‌సింగ్, జవహర్‌భారతి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

J/NELLORE/003/21-23 R.N.I.No.25359/74 పేజీలు : 16

THE BEST TELUGU WEEKLY OF NELLOREANS




లాయర్

సంపుటి : 43 సంచిక : 28 15.12.2023, శుక్రవారం వెల : రూ. 5 /- వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంపాదకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

## రాష్ట్రానికి మేలు జరిగితే...

# మార్పు మంచిదేగా!

### కేవలం నియోజకవర్గాలు మారిస్తే వ్యక్తిత్వం మారుతుందా?

### స్థాన చలనంతో చెడ్డవాళ్ళు మంచివాళ్ళుగా మారిపోతారా??

### మార్పుల దిశగా అన్ని పార్టీల అడుగులు!

### టార్గెట్ 2024గా పార్టీల వ్యూహాత్మక నిర్ణయాలు!!

*'మార్పు'... ఈ పదం చాలా శక్తివంతమైంది. ఒక చెడ్డవాడు మంచివాడిగా మారితే మంచిదే. ఒక అల్లరి పిల్లవాడు సౌమ్యుడిగా మారితే మంచిదే. ఒక తాగుబోతు మారి మందు మానేస్తే మంచిదే. ఒక తిరుగుబోతులో మార్పొచ్చి పరివర్తన చెందితే మంచిదే. ఒక లంచగొండి మారిపోయి నిజాయితీగా మారితే మంచిదే. ఇలా సమాజంలో అనేక రకాలుగా ఉన్న చెడ్డలో మార్పొచ్చి మంచిగా అవతరిస్తే అంతకంటే సంతోషం ఇంకొకటి ఉండదు.*

ఇప్పుడు తెలుగు రాజకీయాల స్వరూప, స్వభావాల్లో కూడా భారీ మార్పులు చేసుకుంటున్నాయి. ఈ 'మార్పుల'వల్ల తెలుగు రాష్ట్రాలకు మంచి జరుగుతుందా? జరిగితే... ఏ రకమైన మంచి? అది... ఎవరికి మంచి?

తెలంగాణ రాజకీయాలలో 'మార్పు' జరిగిపోయింది. పదేళ్లుగా తెలంగాణతో రాజకీయ వికృత క్రీడలు ఆడుకుంటున్న కేసీఆర్ 'అరాచక' పాలనను తెలంగాణ ప్రజలు మార్చివేశారు. ఈ మార్పు తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు ఏమేరకు మేలుచేస్తుందో... అప్పుడే తెలిసే అవకాశం లేదు. వారి జీవితాలలో వెలుగులు కురిస్తే ఈ మార్పు తెలంగాణకు మంచిదే, అలా కాకుండా తెలంగాణ సీనియర్ కాంగ్రెస్ ముదుర్లలో మార్పొచ్చి రేవంత్ కుర్చీ కాళ్ళు లాగేస్తే తెలంగాణ పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లే.

ఇప్పుడు ఆంధ్రలో కూడా అటు వైసీపీలోను, ఇటు ప్రతిపక్షాలలోనూ 'మార్పు'కు అంకురార్పణ జరిగింది. అధికారంలో ఉన్న వైసీపీ ముందుగా మార్పులకు శ్రీకారం చుట్టింది. తొలి విడతగా, వచ్చే ఎన్నికల్లో గ్యారంటీగా ఓడిపోతారనే అనుమానం ఉన్న ఓ పదకొండు మంది సిట్టింగులని, వారికి బాగా పరిచయం ఉన్న నియోజకవర్గాల నుంచి, కొత్త నియోజకవర్గాలకు తరలించింది. 175కు 175 నియోజకవర్గాలను గెలవాలనే జగన్ లక్ష్యంలో భాగంగా ఇప్పుడు తొలివిడతగా 11 మందిని మార్చామని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించారు.

నిజానికి, ఆ లక్ష్యం కోసమే 'మార్పు' చేస్తే... 'మరక మంచిదే' అని అదేదో వాషింగ్ పౌడర్ ప్రకటనలో చెప్పినట్టుగా... 'మార్పు మంచిదే'. ఇందుకోసం 11 మంది కాకుండా 150 మందిని మార్చినా తప్పులేదని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి.

ఎందుకంటే... వైసీపీకి ఓటు వేయాలి అనుకునే ఓటర్లలో 95శాతం మంది జగన్ మైండ్‌సెట్, ముఖ్యమంత్రిగా ఆయన వ్యవహారశైలి, ఆయన హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, ప్రజాస్వామిక విలువలను కాపాడడానికి గత అయిదేళ్లలో ఆయన చేసిన కృషినే కొలబద్దగా తీసుకుంటారనడంలో సందేహం లేదంటున్నారు విశ్లేషకులు. అంతేకాదు... మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, అధికారులు, పోలీసు, ఐఏఎస్, ఐపీఎస్ అధికార వ్యవస్థలను జగన్ పూర్తిగా ప్రభుత్వ బానిసలుగా మార్చేశారన్న అభిప్రాయం కూడా విశ్లేషకుల నుండి వ్యక్తమవుతోంది. దీంతో పాటు ప్రజలతో ముఖ్యమంత్రి కొనసాగించిన సంబంధ బాంధవ్యాలు, కేంద్రంతో వ్యవహరించిన తీరు, ప్రత్యేకహోదా సాధన కోసం ఆయన చేసిన కృషి, మూడు రాజధానుల ఏర్పాటుకు ఆయన చేసిన ప్రయత్నాలు, పోలవరం ప్రాజెక్ట్‌ను ప్రజల వినియోగంలోకి తీసుకు రాలేకపోవడం, తెచ్చిన అప్పులను రాష్ట్రాభివృద్ధికి వినియోగించిన తీరు, మొదలైన అసంఖ్యాక గుణగణాలను చూసి ఓటు వేస్తారు. వైసీపీ అభ్యర్థులను చూసి, అయిదు శాతం మందే ఓటు వేస్తారు.

### మార్పు మంచిదే!

వైసీపీ అనుకున్నట్లుగా మార్పు మంచిదే. రేపు ఎన్నికలలో నిలబడబోయే అభ్యర్థులకు స్థాన చలనం కలిగించినంత మాత్రాన

14లో




● ఆర్టికల్ 370 రద్దు సబబే

## 'సుప్రీం' తీర్పు చరిత్రాత్మకం

జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగబద్ధమేనని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుచెప్పడం చరిత్రాత్మకం. ఇది దేశచరిత్రలోనే ఎంతో విశిష్టమైన తీర్పుగా భావించవచ్చు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన అద్భుతమైన తీర్పు ఇది. రద్దును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ, ఆ ఆర్టికల్ రద్దు సబబేనంటూ సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించి, వచ్చే సెప్టెంబర్ 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. ఈ తీర్పు ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలోని కేంద్రప్రభుత్వానికి ఓ గొప్ప విజయంగా కూడా అనుకోవచ్చు. మరీ చెప్పాలంటే, ఇది కమలదళం ఘనతగానే చెప్పవచ్చు. ఎందుకంటే, ఇప్పుడు కాదు.. గత ఎన్నికల సమయంలోనే బీజేపీ 370 ఆర్టికల్‌ని రద్దుచేస్తామని మేనిఫెస్టోలో కూడా చెప్పింది. రెండోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ఆ చెప్పిన మాటను అక్షరాలా నిలబెట్టుకుంది. జమ్ము కశ్మీర్ అభివృద్ధికి అడ్డుగా ఉంటూ, మరోవైపు వేర్పాటువాద ముష్కరులు, ఉగ్రవాద మూకలకు ఆలవాలంగా మారిన జమ్ముకశ్మీర్..ఎంతోకాలం ఘర్షణలకు నిలయంగా.. ప్రజలకు అదొక నిప్పులగుండంగా తయారైన నేపథ్యంలో అక్కడ శాంతి పునరుద్ధరణ ఒక సవాలుగా మారింది. అందుకు తగ్గట్టుగా పాక్ మద్దతుతో ఉగ్రవాదులు మరింతగా రెచ్చిపోయి ఆ ప్రాంతాన్నంతా భీభత్సం చేస్తూ ఆ రాష్ట్రాన్ని ఏళ్లతరబడిగా రావణకాష్టంగా మార్చిన తరుణంలో, ఆ మారణహోమాలకు, వేర్పాటువాద–ఉగ్రవాద మదోన్మత్తుల చర్యలకు ఫుల్‌స్టాప్ పెట్టి జమ్ముకశ్మీర్‌లో తిరిగి శాంతిని, ప్రశాంతమైన పరిస్థితులను నెలకొల్పేందుకు ఆ

14లో

# సమస్యల సుడిలో 'వృద్ధ భారతం'

మనదేశంలో వృద్ధుల జీవితాలు కల్లోల కడలిలో పగిలిపోయిన పడవల్లా సాగిపోతున్నాయి. అనేకానేక సమస్యల సుడిలో వయోవృద్ధులు సతమతమైపోతున్నారు. జీవితాన్నంతా బిడ్డల క్షేమానికి, కుటుంబవృద్ధికి ధారపోసి, సమాజాభివృద్ధిలో భాగస్వాములైన కోట్లాది మంది వృద్ధులు జీవిత చరమసంధ్యలో పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. అందులోనూ, ఒంటరిగా బతికే వృద్ధుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంటోంది. వృద్ధ జంటల్లో భార్య లేదా భర్త మృతిచెందితే ఆ మిగిలినవారి పరిస్థితి అత్యంత దుర్భరంగా మారుతోంది. ఒంటరితనం ఒక శాపంగా పరిణమిస్తోంది. ప్రపంచంలో ప్రతి నలుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగానే బతుకుతున్నారని నిపుణుల అధ్యయనాలు చెప్తున్నాయి. ఏకాకితనం వల్ల మానసికంగా ఇబ్బందులు లేదా అనారోగ్య సమస్యలకు గురై జీవచ్ఛవాల్లా ఉంటున్నవారు కొల్లలు. అమెరికా వంటి అగ్రదేశంలో కూడా దాదాపు సగం మంది అనేక రకాల కారణాలతో తమలో సగభాగాన్ని (భర్తనో-భార్యనో) కోల్పోయి ఏకాకి జీవితాన్నే అనుభవిస్తున్నారని గణాంకాలు చెప్తున్నాయి. కోవిడ్ మహమ్మారి లక్షలాదిమందిని బలితీసుకోవడంతో ఒంటరిగానే మిగిలిపోతున్న వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఇదే దుస్థితి. పలు అధ్యయనాల ప్రకారం అత్యధికంగా స్వీడన్‌లో 47 శాతం మంది, బ్రిటన్‌లో 34 శాతం మంది, జపాన్‌లో 31 శాతం, ఇటలీలో 29 శాతం, రష్యాలో 25 శాతం, దక్షిణాఫ్రికాలో 24 శాతం మంది వరకు ఏకాకి జీవితాలతోనే కాలాన్ని నెట్టుకొస్తున్నారంటే పరిస్థితి ఎంత దుర్భరంగా ఉందో తేటతెల్లమవుతుంది. ఈ దుర్గతి భారత్‌లోనూ ఉంది. మనదేశంలో 2021లో సుమారు 14 కోట్ల మంది దాకా ఉన్న వృద్ధుల సంఖ్య, 2031 నాటికి 20 కోట్లకు చేరుకునే పరిస్థితి ఉందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అనేక దేశాల్లో 60 ఏళ్లకు పైబడిన వృద్ధుల సంఖ్య కూడా కనీసం 40 శాతానికి పెరుగుతుందని నిపుణుల అంచనా.2050 నాటికి ప్రతి ఆరుగురులో ఒకరు 65 ఏళ్ళకు పైబడిన వృద్ధులే ఉండవచ్చని కూడా నిపుణులు అంటున్నారు. రానురాను నేటి యాంత్రిక ప్రపంచంలో కుటుంబ సంబంధాలు,

లాయర్
డిసెంబర్ 15, 2023

ప్రేమలు, అభిమానాలు, చివరికి రక్త సంబంధాలు కూడా ఆవిరై పోతున్నాయి. ఈ నేపథ్యంలో మన దేశంలో వృద్ధుల పరిస్థితి మరింత ఘోరంగా ఉంటోంది. కొంతమంది కన్నబిడ్డలు, కుటుంబ సభ్యులు సైతం వృద్ధులు తమకు భారంగా ఉంటున్నారని ఏదోఒకరకంగా వారిని వదిలించుకునేందుకు చూస్తున్నారు. దీంతో, చివరికి అనాధశరణాలయాలే వారికి ఆఖరి మజిలీలవుతున్నాయి. వృద్ధాప్యం ముంచుకొచ్చేదాకా సమాజాభివృద్ధికి, లేకుంటే కుటుంబ వృద్ధికి జీవితాలను ధారపోసిన వృద్ధులు చివరిదశకు వచ్చేసరికి అనాదరణకు గురై, ఆర్థిక పరిస్థితులు బాగా లేక, ఆకలైతే అన్నం పెట్టేవారు లేక, కనీసం ఆప్యాయంగా పలకరించేవారు కూడా లేక తల్లడిల్లిపోతున్నారు. కన్నబిడ్డలు సైతం నిర్లక్ష్యంగా ఉండడంతో ఆ ముసలి ప్రాణాలు మానసికంగా కుంగిపోతున్నాయి. జన్మనిచ్చి, బతుకునిచ్చి, మంచి భవితనిచ్చి వృద్ధులైన తల్లితండ్రులు బతికే ఉన్నా, వారిని అపురూపంగా చూసుకోవాల్సిన బిడ్డలే వారిని చరమదశలో కూడా సంరక్షించలేక పోతుండడం ఎంత బాధాకరమో కదా!.. ఒంటరిపక్షుల్లా బతకలేక, వృద్ధాప్య సమస్యలను, వ్యాధుల బాధలను భరించే శక్తిలేక, ఎందరో వృద్ధులు నిరాశానిస్పృహలతో ఉంటున్నారు. జ్ఞాపకశక్తి నశించడం, గుండె జబ్బులు, పక్షవాతం వంటి ప్రాణాంతక జబ్బులతో చివరిరోజులు భయాందోళనలతో బతుకుతున్నారు. కొందరు ఇక బతకడం దండగని ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ఎంతో విజ్ఞానంతో ఉండి, జీవితానుభవంలో పండిపోయిన వృద్ధుల నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉన్నా, వారిని ఏమాత్రం లెక్కచేయని తత్వంతో అనేకమంది వారిని చేజేతులా దూరం చేసుకుంటున్నారు. కొందరు కఠినాత్ములైన బిడ్డలు వృద్ధులైన తమ తల్లితండ్రులపై దాడులకు కూడా పాల్పడుతుండడం మరింత వేదన కలిగించే విషయం. వృద్ధాప్యంలో ఎవరికైనా కావాల్సింది నాలుగు మెతుకులు, ఆప్యాయంగా మాట్లాడే నాలుగు మంచిమాటలు తప్ప మరేముంటాయి. నేటి బిడ్డలు కూడా రేపటి వృద్ధులే కదా!..ఆ సంగతిని విస్మరించి తల్లితండ్రులను ఏ కారణం వల్లనైనా సరే..దూరం చేసుకుంటే చివరికి మిగిలేదేముంటుంది?.. బిడ్డలుగా పుట్టి ప్రయోజనం ఏముంటుందీ?.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలైనా వృద్ధుల బాధలను గమనించి వారి సంక్షేమానికి, భద్రతకు భరోసా ఉండేలా మరిన్ని ప్రత్యేక చర్యలు చేపట్టాల్సి ఉంది. మానవతాహృదయంతో వృద్ధులకు అన్ని విధాలా చేయూతనిచ్చి ఆదుకోవాల్సి ఉంది.

# ఆర్భాటాల 'పుట్టినరోజు పండుగలు' అవసరమా?

'నా బర్త్‌డే భలే టాప్‌గా జరిగింది. కేకులు-డిన్నర్‌లు, గిఫ్టులు అన్నీ కలిసి కనీసం ఓ అయిదు లక్షలన్నా అయివుంటాయి'..అని గర్వంగా చెప్పుకుంటాడు ఓ గొప్ప నాయకుడు. 'ఓస్ ఇంతేనా..నా బర్త్‌డేకైతే ఎట్టలేదన్నా 10 లక్షలు ఈజీగా ఖర్చయిపోయి ఉంటాయి'..అంటాడు మరో వ్యాపారవేత్త. 'ఎంత డబ్బుంటే అంత ఖరీదైన హంగామా ఉంటేనే విలువ. లేకుంటే మామూలోళ్లకి మనకీ తేడా ఏముంటుంది.. అనుకుంటుంటారు' కొంతమంది షావుకార్లు. 'మన కార్యక్రమాలన్నీ మన స్టేటస్‌కి తగ్గట్టుగా ఉండాలి..డబ్బును అసలు లెక్కపెట్టకూడదు.. ఏర్పాట్లన్నీ అదిరిపోవాలి'..అంటుంటారు ఇంకొందరు కోట్లాధిపతులు. అందులోనూ రాజకీయాలు ధన రాజకీయాలుగా మారి, అవినీతి అక్రమాలతో కోట్లు సంపాదించేవారికి కొదవలేని కాలం ఇది. పెద్దస్థాయి నాయకుడి దగ్గరనుంచి గ్రామస్థాయి..వీధి స్థాయి చిల్లర నాయకుల దాకా ప్రతిఒక్కరూ డబ్బు ఎలాగూ ఉంది కదా అని.. రకరకాల ఆర్భాటాలకు అర్రులు చాస్తుంటారు. దేశానికేమీ చేయకపోయినా, ఎవరికీ చిల్లిగవ్వ సాయం చేయకపోయినా తానో పెద్ద నాయకుడినంటూ ఫ్లెక్స్‌లు వేసుకుని విర్రవీగుతూ ఇలాంటి అట్టహాసాలకు మాత్రం లక్షలు ఖర్చుపెడుతుంటారు. ప్రతి అంశాన్నీ రాజకీయ లబ్ధి కోసమో లేదా తమ ప్రాభవం కోసమో పరితపిస్తుంటారు. అసలు మనం ఏం ఉద్ధరించామని ఈ బర్త్‌డే పార్టీలు చేసుకోవడం?..అన్నది ఆలోచించుకోవడం లేదు. పాశ్చాత్య నాగరికత మోజులో పడి మన అన్ని కల్చర్‌లతో పాటు 'బర్త్‌డే కల్చర్' కూడా మారిపోయింది. పుట్టినరోజు పండుగ రోజున డబ్బుని నీళ్లలా ఖర్చుపెట్టడం ఒక స్టేటస్ సింబల్‌గా తయారైంది. అట్లని బర్త్‌డేలు ఘనంగా చేసుకుంటున్న వారందరినీ ఒకే గాటన కట్టలేం. అయినా..ఎవరిష్టం వారిది..కాదనడానికి మనమెవరం?..అయితే ఒక విషయం మాత్రం గుర్తు చేసుకోవాల్సి ఉంది. మనకంటే మహానుభావులు ఎందరో ఉన్నారు. దేశం కోసం బలిదానాలు, త్యాగాలు చేసిన మహనీయులెందరో లెక్కే లేదు. వారు ఎలాంటి ఆర్భాటాలకు లోనుకాకుండా మన శ్రేయస్సు కోసం, దేశ సౌభాగ్యం కోసం జీవితాలను అర్పించారు. అలాంటి పుణ్యమూర్తుల జయంతులు (పుట్టినరోజులు), వర్ధంతులు (మరణించిన రోజులు) చేసుకోవడంలో మాత్రం మనకు శ్రద్ధ ఉండడం లేదు. దేశం కోసం పోరాడి నేటి కాలంలోనూ కార్గిల్ యుద్ధంలో ప్రాణాలర్పించిన ఎందరో వీరజవాన్లు, ఉన్నతశ్రేణి అధికారులు, సైన్యాధికారులు ఉన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన మరెందరో పోలీసు ఉన్నతాధికారులున్నారు. వాళ్లంతా ఈ దేశ క్షేమం కోసం




ప్రాణాలు అర్పించిన మహోన్నతులే. అలాంటివారిని కానీ, వారి జయంతులను కానీ మనం గుర్తుపెట్టుకోలేకపో తున్నాం. మనమేదో ఉద్ధరించినట్లు లక్షలకు లక్షలు వెచ్చించి పార్టీలు చేసుకుంటూ ఆర్భాటాలు చేసుకుంటున్నాం. ఇదెంత వరకు సమంజసమో ఎవరికి వారు చిత్తశుద్ధితో ఆలోచించుకోవాలి మరి!

## ఆ రోజులే వేరు :

'గత కాలమె మేలు వచ్చు కాలము కంటెన్' అన్నట్లుగా, గతంలో కూడా పుట్టిన రోజులున్నాయి, వాటికి సంబరాలూ ఉన్నాయి. అయితే, ఆ సంబరాలన్నీ పరిమితంగానే ఉండేవి. పుట్టినరోజు నాడు పొద్దున్నే లేవడం, కొత్త దుస్తులు ధరించడం, దేవుడికి పూజ చేసుకోవడం, తల్లితండ్రులకు నమస్కరించడం, వీలైతే దేవాలయానికి వెళ్లడం చేసేవాళ్లు. ఇంట్లో పిండివంటలేవో చేసి 'బర్త్ డే స్పెషల్' అని సంతోషపడేవారు. స్నేహితులకు, బంధువులకు కూడా ఉన్నంతలో వాటిని పంచేవారు. ఆ పుట్టినరోజు పండుగల్లో ఆత్మీయతలు, అభిమానాలు ఉట్టిపడేవి. ఇప్పుడు వాటికంటే కూడా ఆడంబరాలకే ప్రాధాన్యత వచ్చేసింది. డిన్నర్‌ల పేరుతో తినీతినకుండా ఎంతో అన్నం, ఆహారపదార్థాలు పారేస్తున్నారు. పబ్‌లనీ, పార్టీలని వృధాగా డబ్బు ఖర్చుపెట్టేస్తున్నారే తప్ప, ఆ పెట్టే డబ్బుకు సార్థకత ఉంటుందా?..అన్నది అనుమానమే. అయితే, కొందరు గొప్పవారు మాత్రం ఆడంబరంగా బర్త్‌డేలు చేసుకున్నా, అదే సందర్భంలో ఏ వృద్ధాశ్రమాలకో, లేదా అనాధ శరణాలయాలకో, లేకుంటే నిరుపేదలకో తమవంతు సాయం చేస్తున్నారు. కొందరైతే ఏకంగా అలాంటి ఆశ్రమాల్లోనే బర్త్‌డేలు చేసుకుని అక్కడున్న అభాగ్యులకు అన్నం పంచిపెట్టి పుణ్యం కట్టుకుంటున్నారు. సాయం చేయడంలో ఉన్న సంతృప్తి.. సేవ చేయడంలో ఉన్న సంతోషం స్వయంగా అనుభవిస్తే తప్ప తెలియవు. బర్త్‌డేల పేరుతో ఆడంబరాలు, ఆర్భాటాల కోసం లక్షలు ఖర్చుపెట్టేకంటే, కొంతలో కొంతైనా సమాజసేవకు ఉపయోగించడం మంచిదికదా!.. పుట్టిన రోజు నాడు ఎవరికైనా గుర్తుండేలా మంచి సాయం చేయగలిగితే అంత కన్నా సార్థకత ఏముంటుందీ?..

'పుట్టిన రోజు పండుగే అందరికీ.. మరి పుట్టింది ఎందుకో తెలిసేది ఎందరికీ?..' అని జీవనతరంగాలు సినిమాలో ఒక అద్భుతమైన పాట చాలామందికి గుర్తుండే ఉంటుంది. పుట్టింది మంచితనంతో మానవత్వంతో ధర్మబద్ధంగా బతికేందుకే. బతికేది మనం బాగా జీవించడానికే కాక, పదుగురికీ మంచి చేయడానికి, చేతనైనంత సాయం చేయడానికే. ఇలా అనుకుని, ఆర్భాటాలకు దూరంగా..అసహాయులకు దగ్గరగా ఉంటే, పుట్టిన రోజులు నిజంగానే పండుగలవుతాయి. పుట్టినందుకు కూడా సార్థకత లభిస్తుంది. ఏమంటారు?...

- రాజశ్రీ

# పొట్టేపాళెం కలుజు దుస్థితిని పట్టించుకోండి

నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాళెం కలుజు వద్ద వంతెన నిర్మించకుండా ఏళ్ళ తరబడి కాలయాపన జరుగుతూనే ఉంది. వానలొచ్చినప్పుడల్లా ఈ కలుజు వద్ద రోడ్డుపై నీళ్ళప్రవాహం వల్ల వాహనాల రాకపోకలకు ఎంతో అవస్తగా ఉంటోంది. ఈ దారిలో ఎప్పుడూ వాహనాల రద్దీ ఉంటుంది. అధికారుల వాహనాలు కూడా ఈ మార్గంలో వెళ్ళాల్సిందే. నెల్లూరు నుంచి బుచ్చిరెడ్డిపాళెంకు, పుణ్యక్షేత్రాలైన జొన్నవాడకు, నరసింహకొండకు వెళ్లాలంటే ఈ రోడ్డుమీదే వెళ్ళాలి. మొన్నటి మిచౌంగ్ తుఫాన్‌కు ఈ కలుజు పారి రోడ్డు నదిలా మారింది. వాహనాలు మునగానాం-తేలానాం అన్నట్లుగా కనిపించాయి. ఇప్పుడే కాదు, ఎప్పుడు వానలొచ్చినా ఇంతే. బుచ్చి తదితర పరిసర గ్రామాల నుంచి ఎంతోమంది నిద్రమంచం లేస్తే నెల్లూరుకు వస్తుంటారు. పండ్లు, కూరగాయలు అమ్ముకునే చిన్నచిన్న వ్యాపారులు ఈ ప్రవాహంలో నగరానికి పోలేక నానా బాధలు పడ్డారు. ఇకనైనా ఉన్నతాధికారులు పొట్టేపాళెం కలుజు వద్ద వంతెన నిర్మిస్తే ప్రజల ఇబ్బందుల తీర్చినవాళ్ళవుతారు. - కె.చిన మస్తానయ్య, జొన్నవాడ.

# ముళ్ల కంపలతో ఇక్కట్లు

జిల్లాలోని అనేక గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా ముళ్ళ కంపలు, పొదలు పెరిగిపోయి ఉన్నాయి. రాత్రివేళల్లో ప్రయాణాలు చేయాలంటే ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ముఖ్యంగా ఆత్మకూరు నుంచి సోమశిల వైపు వెళ్లే రోడ్డు మార్గంలో, చెరువు కట్ట సమీపంలో ముళ్లకంపలు బాగా పెరిగిపోయి వాహనదారులకు ప్రమాదకరంగా కూడా మారాయి. వాహనాల రాకపోకలకు మరీ ఇబ్బందిగా ఉంటోంది. అధికారులు ఒకసారి పరిశీలించి రోడ్లమీద మరీ ఇబ్బందికరంగా ఉన్న ముళ్ళకంపలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి. - ఆర్.పి గంగాధర్, సోమశిల.




# విద్యుత్‌శాఖ వారికి ధన్యవాదాలు

ఇటీవల మిచౌంగ్ తుఫాన్‌లో విద్యుత్ వ్యవస్థ అంతా కుప్పకూలిపోయి, జిల్లా అంధకారంగా మారింది. ఎక్కడచూసినా విద్యుత్ స్తంభాలు, కరెంటు తీగలు పడిపోయి ఉండడంతో ఇక ఇప్పట్లో విద్యుత్ సరఫరా ఉండదనే అనుకున్నాం. చీకట్లో ఉండడమే కాక, మోటార్లు తిరగకపోతే నీళ్లు ఎలా వస్తాయని ఆందోళన చెందాం. గ్రామీణ ప్రాంతాల్లోనైతే, నెలకు కానీ ఈ పరిస్థితి బాగుపడదనుకున్నాం. అయితే, విద్యుత్‌శాఖ వారు శరవేగంగా వాటిని బాగుచేసి కరెంట్ ఇవ్వడంతో పోయిన ప్రాణాలు తిరిగి వచ్చినట్లయ్యాయి. విద్యుత్‌శాఖ సిబ్బందికి, అధికారులందరికీ ధన్యవాదాలు. - ఎస్. శేషగిరి, కె. సత్యనారాయణ, జగదేవిపేట.

A JOINT VENTURE BY

VAMSIRAM BUILDERS

NEWMARK URBANSPACES

RERA No.: P02400007343
HMDA Permission No:
009506/BP/HMDA/1954/SKP/2022




tadglobal.in

# VAMSIRAM NEWMARK
## INFINITE VIEWS

Generously sized, super smartly spaced and elegantly designed, Vamsiram Newmark will be a new testimony to experiencing endless Infinite Views that will set an all new benchmark in lush cityscape living. A gorgeous, urban retreat which you might have perhaps felt on the high streets of Sheik Zayed, Dubai. So come, explore privacy in the midst of an urban expanse blended with largest green spaces and celebrate life in its utmost opulence.

| | | | |
|---|---|---|---|
| Exclusively 4 BHK<br>LUXURY RESIDENCES | Total Privacy<br>WITH HUGE DISTANCE BETWEEN 2 HOMES | Humongous Distance<br>BETWEEN 2 TOWERS | 80% Open Area<br>WITH LUSH LANDSCAPE |
| 20 FT. Height<br>HIGH CEILING LOBBY | 12 FT. Height<br>FLOOR TO CEILING APARTMENT | Terrace Lounge<br>WITH STAR GAZING VIEWS | Exclusive Lobby Area<br>FOR EVERY HOME |
| Private Office<br>SPACE FOR LARGER HOMES | 50,000+ SQ. FT.<br>ULTRA MODERN CLUBHOUSE | Infinity Pool<br>AQUATIC LUXURY WITH CABANA | Many More Amenities<br>FOR UTMOST COMFORT |

Scan for Site Location

FOR MORE DETAILS CALL 83999 39999

**Corporate Office:** Vamsiram Jyothi Lorven, Road 45, Jubilee Hills, Hyderabad-33 | www.vamsiramnewmark.com

### ప్రధాని మోడీ పాలనలోనే..

# పేదలకు అభ్యున్నతి

## బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్



ప్రధాని మోడీ పాలనలోనే పేదలకు అభ్యున్నతి సాధ్యమవుతుందని, పేదల కోసం ప్రధాని ఎన్నో అభివృద్ధి–సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ చెప్పారు. ఇటీవల ఆయన కొడవలూరు మండలంలోని వెంకన్నపాళెం గ్రామంలో జరిగిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు ఆ పథకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రాష్ట్ర ప్రజల కోసం ప్రధాని మోడీ సారధ్యంలోని కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రాష్ట్రప్రభుత్వం తన పథకాలుగా ప్రచారం చేసుకోవడం దారుణమని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, సురేంద్రరెడ్డి, ఇండ్ల రాఘవేంద్ర రావు, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. తొలుత విడవలూరు మండలంలోని తుఫాన్ బాధిత ప్రజలను సత్యకుమార్ కలుసుకుని పరామర్శించారు. కోవూరు మండలం ఇనమడుగులో దెబ్బతిన్న తమలపాకు తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే తుఫాన్ ప్రభావంతో జిల్లాలోని అనేక ప్రాంతాల రైతులు తీవ్రంగా నష్టపోయారని, తుఫాన్ వస్తుందని కేంద్రం 10 రోజుల ముందునుంచే హెచ్చరిస్తున్నా రాష్ట్రప్రభుత్వం తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదని ఆయన విమర్శించారు.

# టీడీపీతోనే సుపరిపాలన

**- మాజీమంత్రి నారాయణ**



తెలుగుదేశం హయాంలోనే రాష్ట్రానికి మేలు కలుగుతుందని, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోనే రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందుతుందని, ప్రజలు రానున్న ఎన్నికల్లో టీడీపీని ఆశీర్వదించి గెలిపించాలని టీడీపీ నగర ఇన్‌చార్జి, మాజీమంత్రి పొంగూరు నారాయణ కోరారు. ఈనెల 11న ఆయన నెల్లూరులోని 3వ డివిజన్ మైపాడుగేట్ సెంటర్, జాఫర్‌సాహెబ్‌కాలువ కట్ట ప్రాంతంలో 'బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను కలిసి టీడీపీ మేనిఫెస్టోను వివరించారు. టీడీపీ హయాంలో ఒక్కసారి కూడా విద్యుత్‌చార్జీలు పెంచలేదని, వైకాపా అధికారంలోకి వచ్చాక ఎన్నోసార్లు విద్యుత్‌చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపుతోందని ఆయన విమర్శించారు. ఇళ్లపన్నులు, చెత్తపన్నులు అంటూ లేనిపోని పన్నులతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మహిళా నాయకురాళ్ళు తాళ్ళపాక అనూరాధ, విజేతరెడ్డి, పొత్తూరు శైలజ, విజయమ్మ, నాయకులు షేక్ కరిముల్లా, మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.

### జనవరి 5 నుంచి రాజమండ్రిలో..

# అంతర్జాతీయ తెలుగు మహాసభలు



ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 5 నుంచి 7వ తేదీ వరకు రాజమండ్రిలో 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్నామని, ఈ సభలకు కవులు, రచయితలు, సాహితీవేత్తలు తరలిరావాలని ఆంధ్ర సారస్వత పరిషత్– నెల్లూరుశాఖ సంచాలకులు నలుబోలు బలరామయ్యనాయుడు కోరారు. ఈనెల 11న నెల్లూరులోని ఆ సంస్థ కార్యాలయంలో ఆమేరకు మహాసభల బ్రోచర్‌ను విడుదల చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యాసంస్థల అధినేత కెవివి సత్యనారాయణరాజుల సారధ్యంలో తెలుగుభాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసేదిశగా ఈ మహాసభలు నిర్వహిస్తున్నారు. ఈ సభల్లో పెద్ద ఎత్తున కవిసమ్మేళనం, కథా పఠనం తదితర కార్యక్రమాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు. పాల్గొనదలచినవారు ముందుగానే తమపేరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణలో సాహితీ వేత్తలు పోలవరపు లక్ష్మీనరసింహారావు, ఆలూరు శిరోమణిశర్మ, పెరుగు రామకృష్ణ, ఎస్‌వి రమేష్‌బాబు, సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

### గొల్లకందుకూరు

# గిరిజనులను ఆదుకోండి



నెల్లూరు రూరల్ మండలంలోని గొల్లకందుకూరు గ్రామంలో రోడ్డుపక్కన గుడిశెల్లో నివాసం ఉంటున్న 10 చల్లా యానాదుల కుటుంబాల వారు మొన్నటి మిచౌంగ్ తుఫాన్‌లో ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ఆ నిరుపేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి వారిని ఆదుకోవాలని బీజేపీ గిరిజనమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్లూరు శ్రీనివాసులు ఈనెల 12న రూరల్ ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా శాఖ అధ్యక్షుడు సిహెచ్ ప్రసాద్, నాయకులు ఆదినారాయణ, నవీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### వైకాపా రాష్ట్ర కమిటీలో..

# జిల్లావాసులు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీలో పలువురు నెల్లూరుజిల్లా వాసులు నియమితులయ్యారు. మహిళా విభాగంలో జనరల్ సెక్రటరీగా పుట్టా ధనలక్ష్మి, జాయింట్ సెక్రటరీలుగా పెరుమాళ్ల పద్మజ, షేక్ మొబీనాలు నియమితులు కాగా, యువజన విభాగంలో అఫిషియల్ స్పోక్స్ పర్సన్‌గా జీవీ ప్రసాద్, సెక్రటరీగా యాకసిరి రంజిత్ కిరణ్, జాయింట్ సెక్రటరీగా ఆండ్రా రాజశేఖర్‌రెడ్డిలను నియమిస్తూ ఈనెల 12న వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ జాబితాను ఖరారు చేసి ప్రకటించారు.

### పేకాట స్థావరంపై

# పోలీసుల దాడి

## 11 మంది జూదరుల అరెస్ట్

నెల్లూరు నగరంలోని ఉడ్‌హౌస్ సంఘం ప్రాంతంలో ఇళ్ల మధ్యలో జూద గృహం ఏర్పాటుచేసుకుని గుట్టుచప్పుడు కాకుండా పేకాటాడుతున్న 11 మంది పేకాటరాయుళ్ళు పోలీసులకు దొరికి పోయారు. ఈ ప్రాంతంలో పేకాటాడుతున్నారనే సమాచారంతో ఇటీవల నవాబుపేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ ఎం.బాబి, పోలీసులు దాడులు చేసి ఓ గదిలో పేకాటాడుతున్న జూదరులను అరెస్ట్ చేశారు. వారివద్ద నుంచి 51,200 రూపాయలతో పాటు వారివద్ద ఉన్న సెల్ ఫోన్లు, మోటార్‌సైకిల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. జూదాలు, అసాంఘిక కార్యక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ఇన్స్‌పెక్టర్ హెచ్చరించారు.

### జాబ్‌మేళాలో

# 66 మందికి ఉద్యోగాలు

నెల్లూరులోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 12న జరిగిన జాబ్ మేళాలో వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు 66 మంది ఎంపికైనట్లు జిల్లా ఉపాధి అధికారి కేవీ రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.



# విద్యుత్ సిబ్బంది పనితీరు భేష్

## అభినందించిన సీఎండీ

మిచౌంగ్ తుఫాన్‌లో ఉమ్మడి నెల్లూరుజిల్లాలో విద్యుత్ పునరుద్ధరణకు ప్రాణాలొడ్డి రేయింబవళ్లు పనిచేసిన విద్యుత్ సిబ్బందిని, అధికారులను ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ కె.సంతోషరావు అభినందించారు. ఈనెల 11న నెల్లూరులోని విద్యుత్‌భవన్‌లో ఆయన అధికారులతో సమావేశమై తుఫాన్ నష్టాలను సమీక్షించారు. తుఫాన్ భీభత్సం సృష్టించినప్పటికీ అదేరోజున నెల్లూరు డివిజన్‌లోని 28 సబ్‌స్టేషన్లలో విద్యుత్ సరఫరా కొనసాగించగలిగామన్నారు. సిబ్బంది, అధికారుల సమిష్టి కృషితో విద్యుత్‌ను సకాలంలో పునరుద్ధరించడం సంతోషకరమన్నారు. ఈ సమావేశంలో విద్యుత్‌శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ గురవయ్య, ఓఎస్‌డీ శ్రీనివాస్, ఎస్ఇ విజయన్ తదితరులు పాల్గొన్నారు.

### డిమాండ్ల సాధన కోసం..

# రోడ్డెక్కిన అంగన్‌వాడీలు



దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల సాధన కోసం జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడీలు ఈనెల 12న సమ్మె ప్రారంభించారు. అంగన్‌వాడీల రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా, నెల్లూరులోని స్త్రీ శిశు సంక్షేమశాఖ కార్యాలయం వద్ద పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో నెల్లూరులోని సీడీపీఓ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఆందోళనలో పాల్గొన్న సిఐటియు నాయకులు జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ, అంగన్‌వాడీలకు తెలంగాణలో కంటే ఎక్కువగానే వేతనాలు ఇస్తామని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదని అన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనంగా నెలకు రూ. 26వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను రూ. 5లక్షలకు పెంచాలని, మెనూ చార్జీలు పెంచి, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, సూపర్‌వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో అంగన్‌వాడీలు పెద్దఎత్తున ధర్నాందోళన చేశారు. ఏళ్ళ తరబడిగా అంగన్‌వాడీలుగా ఉంటున్నా ఉద్యోగ భద్రత లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించేవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రెహానాబేగం స్పష్టం చేశారు. అంగన్‌వాడీల ఆందోళనకు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకురాళ్ళు సుబ్బమ్మ, కత్తి పద్మజ, షేక్ షాహీన్ తదితరులు మద్దతు పలికారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



జిల్లాలో ఇటీవల తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. ఈనెల 12న ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విద్యాలయం ఉప కులపతి డాక్టర్ శారదాజయలక్ష్మీదేవి, తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం సహాయ సంచాలకులు డాక్టర్ సి. రమణ, జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎంవీ సుబ్బారెడ్డిలు కోవూరు మండలం ఇనమడుగు ప్రాంతంలో దెబ్బతిన్న వరి, అరటి, తమలపాకు తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా డా.శారదా జయలక్ష్మీదేవి రైతులతో మాట్లాడి నష్టాల వివరాలను తెలుసుకుని, రైతులకు తగు సూచనలిచ్చారు. నష్టపోయిన పంటల వివరాలను రైతుభరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో వరి విత్తనాలను పంపిణీ చేస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానశాఖ అధికారి విశాల్, మండల వ్యవసాయ అధికారిణి ఇందిరావతి, పరిశోధనా కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. వినీత, డా. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# చెన్నై టీటీడీ కమిటీలో.. మన నెల్లూరోళ్లు

## - బోర్డు ఛైర్మెన్ కరుణాకర్‌రెడ్డి సమక్షంలో ప్రమాణస్వీకారం

తమిళనాడు–పుదుచ్చేరి టీటీడీ స్థానిక సలహా మండలి(ఎల్‌ఏసీ)లో మన నెల్లూరీయులు పలువురు ఉండడం హర్షదాయకం. శ్రీవారి సేవకు నియమితులైన ఈ కమిటీలో మొత్తం 44 మందిలో 9మంది నెల్లూరువారే. ఇటీవల చెన్నై టీనగర్‌లో ఉన్న శ్రీవారి ఆలయంలో కమిటీ సమావేశం జరిగింది. ఈ కమిటీలో 44 మంది సభ్యులను నియమిస్తూ గత నెలలో టీటీడీ ఉత్తర్వులు ఇచ్చింది. తిరుమల తిరుపతి దేవస్థానాల బోర్డు ఛైర్మెన్ భూమన కరుణాకర్‌రెడ్డి సమక్షంలో ఈ కమిటీ ప్రతినిధులు ప్రమాణస్వీకారం చేశారు. ఆమేరకు నియామకపు పత్రాలను కూడా వారికి భూమన అందజేశారు.

చెన్నైలోని సుప్రసిద్ధమైన శ్రీవారి ఆలయం, సమాచారకేంద్రంతో పాటు పుదుచ్చేరిలోని టీటీడీ దేవాలయాలను ఈ స్థానిక సలహా మండలి పర్యవేక్షిస్తుంది. కమిటీ ఛైర్మెన్‌గా ఏజే శేఖర్ నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎస్ఎస్ సుదంతిరం, వీఎల్ వెంకటసుబ్రమణియం, మరు శ్రీ శరణ్, సభ్యులుగా ఎం.శ్రీనివాసరెడ్డి, కె.అనిల్‌కుమార్‌రెడ్డి, కలికి రంగారెడ్డి, పీవీఆర్ కృష్ణారావు, డా.రవీంద్ర సన్నారెడ్డి, బి.మోహన్ పద్మనాభరావు, అజయ్ తాతినేని, ఇ.కృష్ణారెడ్డి, జీఏ పృథ్వీ, వీఆర్ వెంకటాచలం, ఎస్.కార్తికేయన్, కెఎస్ జయరామన్, ఇందిరా రాజేంద్రన్, నరేష్ సుబ్రమణి, మలా శంకర్, టీఎల్ యువరాజ్, గిరిధరన్, ఎస్.నాగరాజన్, ఊరా లక్ష్మి నరసింహారావు, వేమిరెడ్డి సందీప్‌రెడ్డి, షణ్ముగమూర్తి, ఎల్ సుధాకర్‌రెడ్డి, మల్లిపెద్ది అశోక్ కృష్ణ, జె.మురుగేశన్, ఎం.ప్రతాప్ రెడ్డి, డీబీ సుబ్రమణ్యం, ఎం.రాజేంద్ర కుమార్, వి.సత్యనారాయణన్, డాక్టర్ సీఎం కిషోర్, ఎంపీ జయదేవరావు, సి.శరవణన్, డి.రాధాకృష్ణమూర్తి, కె.గాయత్రీదేవి ప్రమాణస్వీకారం చేశారు. అనివార్యకారణాల వల్ల రాలేకపోయిన మిగిలిన సభ్యులు కూడా త్వరలోనే ప్రమాణస్వీకారం చేస్తారని కమిటీ వారు తెలిపారు.

### శ్రీవారి సేవలో 9 మంది.. నెల్లూరీయులు

కొత్తగా ఏర్పాటైన ఈ కమిటీలో ఆనందకుమార్‌రెడ్డి, మరు శ్రీశరణ్‌రెడ్డి, కె.అనిల్‌కుమార్‌రెడ్డి, శ్రీసిటీ ఎం.డీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, డాక్టర్ ధీరజ్‌రెడ్డి, ఇ.కృష్ణారెడ్డి, వేమిరెడ్డి సందీప్‌రెడ్డి, కలికి రంగారెడ్డి, డాక్టర్ సిఎం కిషోర్‌రెడ్డిలు నెల్లూరీయులే. తామెక్కడ ఉన్నా ఆధ్యాత్మిక సేవకు అంకితమై, తిరుమల శ్రీ వేంకటేశ్వరుని సేవకు సమాయత్తమైన కొత్త కమిటీకి, ప్రత్యేకించి మన నెల్లూరీయులందరికీ 'లాయర్' శుభాకాంక్షలు!..

# పెన్నమ్మకు హారతులు.. పరమేశ్వరుని స్మరిస్తూ నగరోత్సవం

- ఆల్తూరు గిరీష్ ఆధ్వర్యంలో కార్తీక పూజలు
- శివదీక్షల్లో పాల్గొన్న వందలాదిమంది భక్తులు
- అత్యంత వైభవంగా ఇరుముడుల ఊరేగింపు



పరమేశ్వరునికి ఎంతో ప్రీతిపాత్రమైన కార్తీకమాసం నాల్గవ సోమవారం (ఈనెల 11) రోజున ప్రముఖ శివభక్తుడు ఆల్తూరు గిరీష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో భక్తిశ్రద్ధలతో జరిగిన శివదీక్షా కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెన్నమ్మకు హారతులు, ఆ తర్వాత పరమేశ్వరుని స్మరించుకుంటూ జరిగిన నగరోత్సవాల్లో శివభక్తులు, నగరప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత, నెల్లూరు నగరంలోని ప్రసిద్ధమైన శ్రీదేవీ భూదేవి సమేత శ్రీ రంగనాథస్వామి ఆలయ సన్నిధి వద్దనున్న పినాకినీ నది(పెన్నానది)కి హారతులిచ్చి కార్తీకదీపాలు వెలిగించడంతో పెన్నమ్మతల్లి దీపకాంతులతో దేదీప్యమానమైంది. ఆ తర్వాత భక్తులందరూ ద్వాదశ జ్యోతిర్లింగాలను స్మరించుకుంటూ 12 కలశాలలో పినాకిని పవిత్ర జలాలను తీసుకుని పెద్దఎత్తున శివనామాలను పలుకుతూ నగరోత్సవాన్ని ప్రారంభించారు. మహాదేవుని ఆరాధిస్తూ సుమారు 600 మందికి పైగా శివభక్తులు ఆల్తూరు గిరీష్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో శివదీక్షలు తీసుకుని ఊరేగింపుగా బయలుదేరడంతో ఆలయ ప్రాంగణంతోపాటు నగరం ఆధ్యాత్మిక కోలాహలంతో కళకళలాడింది.

### వేడుకగా.... ఇరుముడుల ఊరేగింపు

శివదీక్షలు చేపట్టి 21 రోజులు పూర్తయిన సందర్భంగా పెద్దసంఖ్యలో ఆలయానికి వచ్చిన శివదీక్షాధారులు సోమవారం రాత్రి ఇరుముడులతో ఊరేగింపు నిర్వహించారు. ఓం నమ:శివాయ' అంటూ శివపంచాక్షరి మంత్రాన్ని అఖండంగా జపిస్తూ భక్తులు తరించిపోయేలా చేశారు. అంతేకాదు, వందలాదిమంది భక్తుల శివదీక్షల కోసం దీక్షావస్త్రాలను, వారికి ఈ దీక్షాకాలంలో అన్నప్రసాద వితరణను కూడా గిరీష్‌రెడ్డి నిర్వహించి తన శివభక్తిని చాటుకున్నారు. ఈ దీక్షల ముగింపును పురస్కరించుకుని జరిగిన ఊరేగింపులో స్థానిక ప్రముఖులు, అనేక మంది ప్రజలు కూడా పాల్గొన్నారు. విద్యుద్దీపాలంకరణలతో, మంగళవాద్యాలు.. బాణసంచావేడుకలతో నగరోత్సవం నయనానందకరంగా సాగింది. శ్రీ రంగనాథస్వామి దేవాలయం వద్ద నుంచి ప్రారంభమై రంగనాయకులపేట, నాలుగు కాళ్ళ మండపం, ములుముడి బస్టాండ్ కూడలి, చిన్నబజారు, పెద్దబజారుల మీదుగా మూలాపేటలోని భువనేశ్వరిదేవి సమేత శ్రీ మూలస్థానేశ్వరస్వామి దేవాలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమాల్లో విజయ డెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, శ్రీ మూలస్థానేశ్వరాలయం ఇఓ వేణుగోపాల్, పెంచలకోన ఇ.ఓ కోవూరు జనార్ధన్‌రెడ్డి, ఆధ్యాత్మికవేత్త కోట సునీల్ కుమార్‌స్వామి, భక్తబృందం కన్వీనర్ కెవిఆర్ విజయకుమార్‌రెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై ఉద్యమిస్తాం

## - యుటిఎఫ్ నాయకులు

జిల్లాలోని మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి దశలవారీగా పోరాటం చేస్తామని యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఆ సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదని, దీంతో ఆ ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమస్యలపై పోరాటం చేయాలని నిర్ణయించామన్నారు. ఆమేరకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చలపతిశర్మ, అధ్యక్షులు శేషులు, సంఘం ప్రతినిధులు అచ్చయ్య, నరసింహులు, రవికాంత్, సనావుల్లా తదితరులు ఈనెల 11న విద్యాశాఖ ఏడీ గ్లోరీ కుమారికి, కలెక్టరేట్ ఏఓ షఫీమాలిక్‌కు వినతిపత్రాలు అందజేశారు.



తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఈ నెల 12వ తేదీ తన జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసిన కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి. పక్కన కోవూరు వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మెన్ వీరి చలపతిరావు.

# గ్రామీణ క్రీడాకారులకు వరం.. 'ఆడుదాం ఆంధ్ర'

రాష్ట్రంలో మట్టిలో మాణిక్యాలుగా ఉన్న క్రీడాకారులను గుర్తించి వారిని జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించేలా మెరుగులు దిద్దేందుకే రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని కార్యరూపంలో పెట్టిందని, గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు ఇదొక వరమని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చెప్పారు. ఇటీవల ఆయన బుచ్చిరెడ్డిపాళెం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన 'ఆడుదాం ఆంధ్ర' స్పోర్ట్ కిట్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, పలు గ్రామాల క్రీడాకారులకు 5 రకాల కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి నూరుకోట్ల రూపాయలను కేటాయించారని, ప్రతిభావంతులైన క్రీడాకారులకు, ఆర్థికంగా వెనుకబడిన క్రీడాకారులకు ఈ కార్యక్రమం ఒక మంచి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపీపీ శ్రీనివాసులు, నాయకులు ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిళ్ల వద్దకే సంక్షేమం

## - జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ



రాష్ట్రంలో వైకాపా పాలనలో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు వారి ఇళ్ళ ముంగిళ్ల వద్దకే వస్తున్నాయని, రాష్ట్రంలో అభివృద్ధి–సంక్షేమం ఒక్క జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని నెల్లూరుజిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ చెప్పారు. ఈనెల 11న ఆమె నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 12వ డివిజన్ చింతారెడ్డిపాళెం సచివాలయంలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలను వివరించే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల అభివృద్ధిని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి జగన్ ఎన్నో పథకాలను అందజేస్తున్నారని, ఎలాంటి అవినీతికి తావులేకుండా సమర్ధవంతంగా పాలన సాగిస్తున్నారని, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కూడా అహర్నిశలు పాటుపడుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాకు ఘనవిజయం సాధించిపెట్టాలని, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా ఆదాల ప్రభాకర్‌రెడ్డిని, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్‌రెడ్డి, నగర మేయర్ స్రవంతి, పలువురు వైకాపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




లాయర్

















## రమణీయ.. కమనీయ.. చిరస్మరణీయ వీచికలుగా

# నిరీషా - సాగర్‌ల కళ్యాణ వేడుకలు

- **ముఖ్యమంత్రి జగన్‌తో సహా హాజరైన పలురంగాల ప్రముఖులు**

శ్రీసిటి స్ఫూర్తిదాత, గ్రామీణ ప్రాంతాలలో పారిశ్రామిక ప్రగతితో వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన అభివృద్ధి ప్రదాత డాక్టర్. రవీంద్ర సన్నారెడ్డి - మమతల మూడవ కుమార్తె నిరీషా కళ్యాణ వేడుకలు డిసెంబర్ 4వ తేదీన మొదలై డిసెంబర్ 13న తిరుపతిలో జరిగిన రిసెప్షన్‌తో ముగిశాయి. ఓవైపు ప్రకృతి ప్రళయ తాండవం చేస్తున్నా, మరోవైపు ముక్కోటి దేవతలు ఒక్కటై సన్నారెడ్డి ఇంట కళ్యాణ వైభోగానికి ఎలాంటి లోటు రాకుండా వైభవోపేతంగా జరిగేలా దీవించారు.


డిసెంబర్ 6వతేది చెన్నైలో జరిగిన రిసెప్షన్, డిసెంబర్ 7వ తేదీ జరిగిన పెళ్లి, అనంతరం డిసెంబర్ 8న సూళ్లూరుపేటలో జరిగిన రిసెప్షన్, చివరిగా డిసెంబర్ 13వతేదీ తిరుపతిలో నిర్వహింపబడిన ఆత్మీయ సంబరాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, టీటీడీ ఛైర్మెన్ కరుణాకరరెడ్డి, టీటీడీ మాజీ ఛైర్మెన్‌లు కనుమూరి బాపిరాజు, వై.వీ.సుబ్బారెడ్డి, చదలవాడ కృష్ణమూర్తి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి, రోజా, ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, మాజీ మంత్రులు రెడ్డివారి చెంగారెడ్డి, పనబాక లక్ష్మి, కామినేని శ్రీనివాస్, మాజీ ఎంపీలు చింతామోహన్, కేవిపి రామచంద్రరావు, ప్రస్తుత ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, బీద మస్తాన్‌రావు, శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకులు 'పద్మభూషణ్' వరప్రసాద్‌రెడ్డి, సిపిఐ నాయకులు నారాయణ, సినీ దర్శకులు రాఘవేంద్రరావు, తిరుపతి ఎంపీ గురుమూర్తి, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మెన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, పలువురు శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మెన్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఎస్వీబీసీ ఛైర్మెన్ డా. సాయికృష్ణ యాచేంద్రతో పాటు ఇంకా అనేకమంది రాజకీయ, పారిశ్రామిక, వ్యాపార, అధికార, అనధికార ప్రముఖులు, వధూవరుల బంధుమిత్రులు, కుటుంబ అభిమానులు విశేష సంఖ్యలో పాల్గొని కొత్త జంటని ఆశీర్వదించారు.

ఈ వేడుకలకి తిరుమల, శ్రీకాళహస్తి, గుడిమల్లం, సురుటుపల్లి , సూళ్లూరుపేట చెంగాళమ్మ, నెల్లూరు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానాలకి చెందిన వేదపండితులు విచ్చేసి వేదమంత్రాలతో నిరీషా - సాగర్‌లకి ఆశీస్సులు అందజేశారు.

'నభూతో న భవిష్యతి' అన్నట్లుగా జరిగిన అన్ని వేడుకలకి వచ్చిన అతిథులందరినీ రవీంద్ర సన్నారెడ్డి - మమత దంపతులు సాదరంగా ఆహ్వానించి ఆత్మీయంగా పలుకరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

నవ వధూవరులు నిరీషా -. సాగర్‌లకి 'లాయర్' శుభ దీవెనలు.














# నెల్లూరు కబుర్లు

## శ్రీ రంగనాథుని అధ్యయనోత్సవాలు



నెల్లూరులోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ఈనెల 13 నుంచి జనవరి 2వ తేదీ వరకు అధ్యయనోత్సవాలు (పగల్‌పత్తు-రాపత్తు ఉత్సవాలు) వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ ఇఓ డి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ నెల 22వరకు పగల్‌పత్తు ఉత్సవాలు, 23 నుంచి జనవరి 2 వరకు రాపత్తు ఉత్సవాలుంటాయని తెలిపారు. స్వామివారి సన్నిధిలో ఆళ్వార్ల గోష్టిగానం 21 రోజుల పాటు నాలాయిర దివ్యప్రబంధ గానంతో ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతాయని, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## 20వ డివిజన్ సమస్యలు తీర్చాలి

### కమిషనర్‌కు ఆర్ఎస్ఆర్ వినతి



నెల్లూరు రూరల్‌లోని 20వ డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వైకాపా డివిజన్ ఇన్‌చార్జి, శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయం ఛైర్మెన్ రావు శ్రీనివాసరావు (ఆర్ఎస్ఆర్) ఈనెల 11న నగర కార్పొరేషన్ కమిషనర్ వికాస్‌మర్మత్‌కు వినతిపత్రం సమర్పించారు. సచివాలయాల్లో సిబ్బంది కొరత వల్ల సమస్యల పరిష్కారం ఆలస్యమవుతోందని ఆయన కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. డివిజన్‌లో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని, పార్కులు ఆక్రమణలకు గురికాకుండా ప్రహరీలు నిర్మించాలని, శ్మశానవాటికలకు ప్రహరీలు కట్టాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, ఇస్కాన్‌సిటీ రోడ్డును శుభ్రం చేయించాలని, చెత్తను తీసుకువెళ్ళేందుకు డివిజన్‌కు ప్రత్యేకంగా వాహనాన్ని కేటాయించాలని ఆయన కోరారు. డివిజన్ నాయకులు దువ్వూరు భాస్కర్‌రెడ్డి, వాకాటి వెంకటరామిరెడ్డి, రమేష్‌రెడ్డి, రంగయ్య, రవీంద్రరెడ్డితో పాటు ఇస్కాన్‌సిటీ, స్నేహనగర్ వాసులు పాల్గొన్నారు.

## శ్రీ సుందరేశ్వరస్వామికి.. శంఖాభిషేకం



కార్తీకమాసం నాల్గవ సోమవారం సందర్భంగా ఈనెల 11న నెల్లూరు దర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరిదేవి అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో వెలసివున్న మీనాక్షీదేవి సమేత శ్రీ సుందరేశ్వరస్వామివారికి ఆలయ అర్చకులు భక్తిశ్రద్ధలతో శంఖాభిషేకం నిర్వహించారు. తొలుత స్వామివారికి ప్రత్యేకపూజలు చేసి మహన్యాసం, అన్నాభిషేకం సేవలు చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రత్నం జయరామ్, ఇఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. అదేవిధంగా 12వ తేదీన ఆలయంలో ప్రధాన అర్చకుడు రఘురామమూర్తి, వేదపారాయణదారు అవ్వారి వెంకటరామకృష్ణశర్మల ఆధ్వర్యంలో సామూహిక కాత్యాయని వ్రతం వేడుకగా జరిగింది. అనంతరం సాయంత్రం ఆకాశదీప ఉద్వాసన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పర్యవేక్షించారు.

## విద్యుత్ సిబ్బందికి సన్మానం



ఇటీవల మిచౌంగ్ తుఫాన్‌లో తీగలు తెగి, స్తంభాలు కూలిపోయి, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిని విద్యుత్ సరఫరా నిలచిపోయిన దశలో విద్యుత్ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి రేయింబవళ్ళు శ్రమించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినందుకు మెచ్చుకుంటూ నెల్లూరులోని వైకాపా 28వ డివిజన్ నాయకుడు నెల్లూరు మదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు విద్యుత్ ఏఈలను, లైన్‌మెన్‌లను ఘనంగా సన్మానించారు.

## శంకరమఠంలో మృత్యుంజయ హోమం

నెల్లూరు మూలాపేటలోని శంకరమఠంలో ఈనెల 12న శ్రీ మహమృత్యుంజయ పాశుపత హోమాన్ని వేదపండితులు అద్భుతంగా నిర్వహించారు. మఠం నిర్వాహకులు కొర్రపాటి నందకిషోర్ - ఉషాకుమారి దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కోట శ్రీరామమూర్తి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## క్రికెట్ బ్యాట్ చేతపట్టిన ఎంపీ

### 'ఆడుదాం ఆంధ్రను' విజయవంతం చేద్దామన్న ఆదాల

నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి క్రికెట్‌బ్యాట్‌ను చేతపట్టి బ్యాటింగ్ చేశారు. ఆయనతో పాటు డీసీసీబీ మాజీ ఛైర్మెన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, విజయ డెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి కూడా కొద్దిసేపు బ్యాటింగ్ చేసి అందరినీ ఉత్సాహపరిచారు. నెల్లూరులోని ఆదాల నివాసంలోని మైదానంలో ఇటీవల ముందస్తు క్రికెట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతూ, యువతలోని క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తెచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, రూరల్ నియోజకవర్గంలో కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## నరసం ఆధ్వర్యంలో.. సన్మానం



నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం (నరసం) ఆధ్వర్యంలో ఇటీవల నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని నరసం సభ్యురాలు చేజర్ల వినయ నివాసంలో ఉసిరిచెట్టు కింద కార్తీక వనభోజనాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గూడూరులోని డిఆర్‌డబ్ల్యు కళాశాల విశ్రాంత అధ్యాపకురాలు..ఇటీవల ఫిలిప్పైన్స్‌లో జరిగిన 22వ ఆసియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించుకునివచ్చిన డాక్టర్ సుహాసినిని ఘనంగా సన్మానించారు. నరసం కార్యదర్శి పాతూరి అన్నపూర్ణ, ఉపాధ్యక్షురాలు గోవిందరాజుల సుభద్రాదేవి, కవయిత్రులు సందడి అరుణ, నజ్మాబేగం, లలిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## 'తంగిరాల మహాభారతం' 85వ భాగం

మైత్రేయ మహాముని ధృతరాష్ట్రుని దగ్గరకు వచ్చి దుర్యోధనునికి హితోపదేశం చేస్తాడు... పాండవుల పట్ల వైరాన్ని వదులుకొని వారితో సామరస్యంగా ఉండమని. పాండవులు వజ్ర దృఢ శరీరులు, అపారమైన శక్తి సంపన్నులు, యుద్ధంలో భీమార్జునులను ఎదిరించి పోరాడగలిగే వారు ఎవరు ఉన్నారు? శ్రీకృష్ణుడు, దుష్టద్యుమ్నుడు మొదలగువారు వారికి బంధువులై తోడున్నారు. వారితో స్నేహంగా ఉండు నాయనా అని చెబితే, దుర్యోధనుడు ఆయన మాటలు లెక్కబెట్టడు. దుర్యోధనుని




తిరస్కార భావం చూసి మైత్రేయముని యుద్ధరంగంలో భీమసేనుని చేతిలో నీ మరణం ఖాయమని శపిస్తాడు.

ధృతరాష్ట్రుడు బతిమిలాడి కుమారుని శాపం ఉపసంహరించుకోమని కోరితే... తన మాట వింటే ఆ శాప ఫలితం ఉండదు, లేని ఎడల తన శాపానికి గురి అవుతాడు అని చెప్పి వెళ్లిపోతాడు. అక్కడ అరణ్యంలో బకాసురుని తమ్ముడు, హిడింబాసురుని మిత్రుడు అయిన కిమ్మీరుడనే రాక్షసుడిని భీమసేనుడు ఘోర పోరాటంలో సంహరిస్తాడు.

**భారత కాలమానం ప్రకారం ప్రతి శనివారం ఉదయం యూట్యూబ్‌లో తంగిరాల 'మహాభారతం' అందుబాటులోకి వస్తుంది. పూర్తి నిడివి కోసం Syam Tangirala Mahabharatam @YouTubeలో చూడగలరు.**






## అట్టహాసంగా ఆర్యవైశ్య..కార్తీక వనభోజనాలు



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నెల్లూరులోని అర్బన్ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఈనెల 10న కార్తీక వనభోజనాల కార్యక్రమం స్థానిక ఎస్‌విజిఎస్ కళాశాల మైదానంలో అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా 650 మందికి పైగా దంపతులతో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాల వారికి మన సంస్కృతి సంప్రదాయాలను అందించేందుకు, ఆర్యవైశ్యుల ఐక్యతను చాటేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పేర్ల సీతారామారావు, మాజీ అధ్యక్షులు కోట సూర్య నారాయణ, సభ్యులు బైసాని జ్యోతిప్రసాద్, శ్రీరాం సురేష్, కనమర్లపూడి సురేష్, మహిళా విభాగం సభ్యురాళ్లు సుప్రియ, పద్మప్రియ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చేయూత

తమ శాఖలో మరణించిన ఓ ఉద్యోగి కుటుంబానికి సహచర ఉద్యోగులంతా కలసి తమవంతు చేయూతగా ఆర్థిక సాయం అందించి తమ మానవీయతను చాటుకున్నారు. ఇటీవల డిఆర్‌డిఏలో ముత్తుకూరు మండల సీసీగా పనిచేస్తూ మృతిచెందిన చంద్రశేఖర్ కుటుంబానికి ఆ శాఖ ఉద్యోగులు 4,14,973 రూపాయలను సాయంగా అందజేశారు. ఆ చెక్కును ఇటీవల డిఆర్‌డిఏ కార్యాలయంలో పీడీ సాంబశివారెడ్డి చేతులమీదుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలసిన.. రామ్‌కుమార్‌రెడ్డి



కలువాయి మండల రైతులకు సోమశిల నుంచి 1 టీఎంసీ నీటిని కేటాయించాలని రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్, వైకాపా వెంకటగిరి సమన్వయకర్త.. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కోరారు. ఈ నెల 12న ఆయన నెల్లూరులో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ కలసి, మండల రైతుల విజ్ఞప్తుల మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# చెంగాళమ్మ హుండీ ఆదాయం.. రూ. 41 లక్షలు

తెలుగు-తమిళ ప్రజల ఆరాధ్యదైవం, సూళ్ళూరుపేటలో కొలువైవున్న శ్రీ చెంగాళ పరమేశ్వరిదేవి అమ్మవారి ఆలయానికి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా 82 రోజులకు 41,06,932 రూపాయల ఆదాయం లభించిందని ఆలయ ఇఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి తెలిపారు. దాంతోపాటు 124 యుఎస్‌ఏ డాలర్లు, 75 యుఏఇ దిరమ్స్, రూ.10 నేపాల్ కరెన్సీ కూడా హుండీద్వారా అమ్మవారికి సమర్పించారని ఆయన పేర్కొన్నారు.

## తిరుపతి జిల్లా గూడూరు డివిజన్

# రాజీమార్గమే రాచమార్గం

## సీనియర్ సివిల్ జడ్జి మురళీధర్



రాజీమార్గమే రాచమార్గమని, అది తెలుసుకున్న వారి జీవితం బాగుంటుందని సీనియర్ సివిల్ జడ్జి మురళీధర్ హితవు పలికారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని కోర్టు భవనంలో ఇటీవల జరిగిన లోక్ అదాలత్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. కక్షిదారులు లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలని, ప్రజలు కూడా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందన్నారు. కక్షలు, కార్పణ్యాలకు పోకుండా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. న్యాయమూర్తులు పి.లోకనాథం, పి.శంకరయ్య, బార్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు

# జేవీవీ భోజనాలు



గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇటీవల జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మనపాటి శ్రీనివాసులు దాతృత్వంతో గర్భిణులకు భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆసుపత్రి సూపరింటెండెంట్ షరీన గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. డాక్టర్ రాజా, జేవీవీ నాయకులు నాగరాజు, చెంచు నారాయణ, ప్రభాకర్, ఇబ్రహీం,బాబు, జగదీష్, సాయి, రామమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచనలు విరిసే... 60 శరత్తులు

ఆచార్య మాడభూషి సంపత్‌కుమార్ మద్రాసు విశ్వవిద్యాలయంలో తెలుగుశాఖాధ్యక్షులుగా పనిచేశారు. 'ఎరుకల భాషకు వర్ణనాత్మక వ్యాకరణం' అన్న అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. బహుగ్రంథకర్త, నిరంతరం సాహితీ రంగానికి సేవలందిస్తున్న పండితుడు, పరిశోధకుడు. ప్రస్తుతం నెల్లూరులోని ప్రాచీన విశిష్ట తెలుగు అధ్యయన కేంద్రానికి డైరెక్టర్‌గా తనవంతు సేవలందిస్తున్నారు.

ఇప్పటికే ఏడు కవితా సంకలనాలను ప్రచురించిన ఈయన తన ఎనిమిదవ కవితా సంపుటంగా '60 శరత్తులు'ను అందించారు.

'మాడభూషి' గారి కవిత్వం మానవ వేదనలను, కార్మిక రోదనలను, కర్షక బాధలను, మహిళల మౌన దీన గాధలను తెలుపుతూ ఉంటుంది. మొత్తం మీద ఆయన కవిత్వం సామాజిక స్పృహతో నిండి వుంటుంది.

'తరువాత' అన్న గేయంలో కవి ఇలా అంటారు. 'సాధించిన తరవాత / అవతలివాడు / చేయిపట్టి పైకి లాగింది గుర్తుండదు / మనమే కష్టపడి పైకి ఎక్కినట్టు మాత్రమే గుర్తుంటుంది' అంటారు. ఎంత సత్యం! ఇది ఎన్నటికీ మారని మానవ నైజం!

ప్రతి జీవికి 'ప్రాణం' కంటే విలువ అయినది ఏదీ లేదు. ఆ ప్రాణం ఉన్నంత వరకు చాలా విషయాలు విలువయినవిగా అన్పిస్తాయి. అదే మాయ. ప్రాణానికే హాని పొంచివున్నప్పుడు భౌతిక అవసరాలన్నీ చిన్నవయిపోతాయి. ఆ విషయాన్ని కవి ఇలా చెప్పారు.

'ప్రాణానికన్నా దేవుడు మిన్న కాదు / గుడిని మూసేస్తారు / ప్రాణానికన్నా జ్ఞానం మిన్నకాదు / బడిని మూసేస్తారు / ప్రాణానికన్నా కులం మిన్నకాదు / అందరూ కలసి చప్పట్లు కొడతారు / ప్రాణానికన్నా మతం గొప్పది కాదు / అందరూ గొంతు కలిపి ప్రార్థిస్తారు' కరోనా సమయంలోని పరిస్థితి ఆధారంగా మానవులకు ఒక గొప్ప సందేశాన్ని కవి హృద్యంగా ప్రకటించారు.

'అబద్ధాలు' అనే కవితలో 'అబద్ధం కోసం పదాలు వెతకాల్సిన పనిలేదు / మౌనంగా అబద్ధం ఆడవచ్చు! / నిజం చెప్పాల్సిన చోట / మౌనంగా ఉండడమే అబద్ధం / అంటూ నిజానికి, అబద్ధానికి ఉన్న విడదీయరాని సంబంధాన్ని చెపుతారు.

'ఎంత అబద్ధం ఆడినా / నిజం కొంతయినా వుంటుంది / ఎంత నిజం చెప్పినా / కొంతయినా అబద్ధం వుంటుంది / ఆ రెంటికీ ఉన్న అనుబంధాన్ని ఎవరూ విడదీయలేరు!

కవిలో గొప్ప తాత్వికత వుంది. దానికి ఉదాహరణగా 'ఆరు ఋతువులు' అనే కవితలో 'జీవితాన్ని తరచి, తెరచి, పరచి, విరిచి, కరిచి / చూసినప్పుడు మాత్రమే / అందులోని ఆంతర్యం తెలుస్తుంది' అంటారు. 'నిన్ను నీవు ముందు తెలుసుకో' అన్న రమణ మహర్షి మాటలు ఈ సందర్భంగా పాఠకుడికి గుర్తొస్తాయి.

'దుఃఖం' అనే గేయంలో దుఃఖం గురించి ఇలా చెప్పారు. 'మనిషి సంతోషం కోసం గాలించినప్పుడల్లా / దుఃఖం సర్పంలా మెడకు చుట్టుకుంటుంది / నిజమే కదా! సుఖం కోసం వెంపర్లాడ మంటే దుఃఖం వద్దనుకుంటే, సుఖాల మీద మోజు ముందుగానే వదిలేయాలి.

అన్ని సమస్యలకు ప్రకృతే 'పరిష్కారం' ఇస్తుందంటారు కవి ఒక చోట. 'మనుషులు ఏమీ చేయలేక / చేతులెత్తేసినపుడు / ప్రకృతి తనకు తానుగా పరిష్కారం చూపిస్తుంది'. ఇదే విషయాన్ని జాషువా కూడా అంటారు. 'ప్రకృతి వొండొక మార్పు పన్నకున్నె' అని పిరదౌసి కావ్యంలో ప్రకృతి మహత్యాన్ని మాడభూషి గారు మహత్తరంగా చెప్పారు.

కవి మానవత్వాన్ని గురించి 'కన్నీళ్లు' అనే కవితలో యిలా చెప్పారు. 'నీ కన్నీళ్లను చూసి / అవతలివాడి కళ్లలో నీళ్లు రావాలి / నీ కన్నీళ్లను చూసి / అవతలివాడి చేతులు నీ కన్నీళ్లను తుడవాలి / నీ కన్నీళ్లను నువ్వే తుడుచుకోవడమంటే / నీ కన్నీళ్లకు విలువ లేనట్టే / నీ కన్నీళ్లను తుడవడానికి ఎవరి చేతులూ రాకపోతే / ఆ చేతులకు మానవత్వం లేనట్టే!'

ఇలాంటి చిన్న వాక్యాలే ఎంతో ఆలోచింపజేసేవిగా వున్నాయి. కవికి, కాలానికి ఉన్న అనుబంధాన్ని తెలియజేయడానికే విద్యార్థికి చిన్నప్పటి నుంచే 'కవి కాలాదులు' నేర్పిస్తారు.

ఇలా ఈ గ్రంథంలోని 60 కవితలు చదివితే, 60 శరత్తులు అనుభవించిన అనుభూతి కలుగుతుంది. 'వాక్యం రసాత్మకం కావ్యం' అన్న అలంకారికుల నానుడిని మాడభూషి తన ప్రతి గేయంలో ప్రస్ఫుటింపజేశారు. స్థాలీపులాక న్యాయంగా నేను కొన్ని గేయాలు ఉదహరించానే గానీ, ప్రతి గేయమూ ఒక అమృత గుళికే! ఇంత చక్కటి కవిత్వాన్ని తెలుగు పాఠకులకు అందించినందుకు అభినందిస్తూ, ఆయన కలం నుండి మరిన్ని మంచి కవితలు రావాలని కోరుకుంటున్నాను.



**60 శరత్తులు**
రచయిత:
**మాడభూషి సంపత్‌కుమార్**
పేజీలు: 152 వెల. రూ. 150/-
ప్రతులకు: పాలపిట్ట బుక్స్
16-11-20/6/1/1, 403,
విజయసాయి రెసిడెన్సీ, సలీంనగర్,
మలక్‌పేట, హైదరాబాదు-500036.
సెల్: 9444075128.



**డా. గంగిశెట్టి శివకుమార్**
నెల్లూరు. సెల్: 9441895343.



# బ్రాహ్మణ సేవా సంఘం వనభోజనాలు



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఇటీవల గూడూరు బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో ముంగమూరు సీతమ్మ బ్రాహ్మణ భవన్‌లో వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తులసి పూజ, విష్ణు సహస్రనామ పారాయణ, ఉసిరిక వృక్షానికి పూజ, పార్వతీ పరమేశ్వరుల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కోశాధికారి ఏలూరు లలితమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘ నాయకులు ఆనిమెళ్ళ శివకుమార్, చిట్టమూరు శ్రీనివాసరావు, డి.బి.శ్రీనివాసరావు, పి.పురుషోత్తంరావు, కడివేటి రామమూర్తి, మల్లికార్జునరావు, నరసింహారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పురందరరాజుకు అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డు



అనేక రంగాలలో సేవలకు గుర్తింపుగా పురందర రాజుకు విజయవాడలోని ఎక్సరే సాహిత్య సాంస్కృతిక సేవా సమితి వారి అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డు లభించింది. విజయవాడలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు మల్లాది విష్ణు చేతులమీదుగా పురందరరాజు ఆ అవార్డును అందుకున్నారు. అధికారిక భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు, సీనియర్ సినీ నటుడు హేమసుందరం తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధిత రైతులను ఆదుకోండి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు



మిచౌంగ్ తుఫాన్ వల్ల గూడూరు మండల పరిధిలోని గ్రామాల్లో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ నెల 11వ తేదీ గూడూరు పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, నాయకులు బి.వి.రమణయ్య, యస్.సురేష్, బి.చంద్రయ్య, అడపాల ప్రసాద్, పామంజి మణి, గుర్రం రమణయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



అనారోగ్యంతో హైదరాబాదులోని యశోదా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే. సీ. ఆర్. ని డిసెంబర్ 14వ తేదీ, గురువారం ఉదయం పరామర్శించిన మన నెల్లూరీయులు, శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకులు, పద్మభూషణులు వరప్రసాద్‌రెడ్డి.

# జిల్లాలో గ్రంథాలయ సెస్సు బకాయిలు.. రూ.69 కోట్లు

## - రాబట్టేందుకు కృషిచేస్తామన్న ఛైర్‌పర్సన్ దొంతు శారద

జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కార్పొరేషన్ నుంచి, జిల్లాలోని స్థానిక సంస్థలు, పంచాయతీల నుంచి రావాల్సిన సెస్సు బకాయిలే ఆధారం. అయితే, ఎంతో కాలంగా ఆ బకాయిలు రాకపోవడంతో గ్రంథాలయాల పరిస్థితి దయనీయంగా మారింది. నిధులు లేక గ్రంథాలయాలు నీరసపడిపోతున్నాయి. జిల్లాలోని అనేక చోట్ల గ్రంథాలయాలు శిథిలావస్తకు చేరు కుంటున్నా, కొత్త భవనాల నిర్మాణాలకు నిధులు లేక ఇబ్బందులు పడుతున్నా, గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు లేక పాఠకలోకానికి అవస్తలుగా ఉంటున్నా సెస్సు బకాయిలు చెల్లించాల్సిన వారు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం విచారకరం. ప్రజల నుంచి స్థానిక సంస్థలు పన్నులు వసూలు చేసుకుంటున్నా, గ్రంథాలయాలకు చెల్లించాల్సిన నిధుల పట్ల మాత్రం ఎంతో కాలంగా నిర్లక్ష్యంగానే ఉండడం దారుణం. ఈ నేపథ్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ దొంతు శారద ఆ బకాయిలు రాబట్టే విషయమై ప్రత్యేకదృష్టి సారించారు. ఈనెల 13న కోవూరులో జిల్లా శాఖా గ్రంథాలయ నూతన భవన నిర్మాణాన్ని ఆమె గ్రంథాలయశాఖ కార్యదర్శి కుమార్ రాజాతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో సెస్సు బకాయిలు కోట్లాది రూపాయలు పేరుకుపోతున్నాయని, తాజాగా ఆ మొత్తం 69 కోట్లా 69 లక్షల రూపాయలకు చేరిందని తెలిపారు. ఒక్క నెల్లూరు నగరపాలక సంస్థ నుంచే 32 కోట్లా 69 లక్షల రూపాయలు సెస్సు బకాయిలు రావాల్సి ఉందన్నారు. మిగిలిన మునిసిపాలిటీలు, పంచాయతీల నుంచి మరో 37 కోట్ల రూపాయల దాకా బకాయిలున్నాయని, ఆ నిధులు వస్తే గ్రంథాలయాల అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని అన్నారు. కోవూరు గ్రంథాలయం నిర్మాణాన్ని ఏఎంసి ఛైర్మెన్ రాధాకృష్ణారెడ్డి నాణ్యతగా



కోవూరులో గ్రంథాలయ భవన నిర్మాణ విషయమై చర్చిస్తున్న ఛైర్‌పర్సన్

తీర్చిదిద్దుతున్నారంటూ ఆయన్ను అభినందించారు. ఇంకా జలదంకి, ఉదయగిరిలలో కూడా గ్రంథాలయాల భవన నిర్మాణాలు జరుగుతున్నాయని, వాటిని కూడా త్వరలో పూర్తిచేయించేందుకు కృషిచేస్తామన్నారు. జిల్లాలో గ్రంథాలయాలకు 122 మంది ఉద్యోగులు ఉండాల్సి ఉండగా, ఇప్పుడు కేవలం 40 మంది మాత్రమే ఉన్నారని, ఈ విషయాలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని ఆమె చెప్పారు. సెస్సు బకాయిలు త్వరితగతిన చెల్లించి సరస్వతీ నిలయాలైన గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాల్సిందిగా ఆమె సంబంధిత అధికారులకు విజ్ఞప్తిచేశారు. లైబ్రేరియన్ జె.సురేంద్రరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో డికెడబ్ల్యు-జేబీ కాలేజీలకు చాంపియన్‌షిప్



కావలి జవహర్‌భారతి కాలేజీలో ఇటీవల ప్రారంభమైన వివిఎస్‌యు (విక్రమ సింహపురి యూనివర్శిటీ) స్థాయి క్రీడా పోటీలు ఈనెల 13తో ముగిశాయి. మహిళా విభాగంలో నెల్లూరులోని డికెడబ్ల్యు కాలేజీ చాంపియన్‌షిప్ సాధించగా, కావలి జవహర్‌భారతి కళాశాలకు పురుషుల విభాగం క్రీడల్లో చాంపియన్‌షిప్ లభించింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వివిఎస్‌యు రిజిస్ట్రార్ డా.రామచంద్రారెడ్డి పాల్గొని విజేతలకు ట్రోఫీలందించారు. అథ్లెటిక్స్ పురుషుల విభాగంలో చాంపియన్‌గా జేబీ కాలేజీ విద్యార్థి మహేష్, మహిళా చాంపియన్‌గా డికెడబ్ల్యు కాలేజీ విద్యార్థిని సుప్రియలు అందరి కరతాళధ్వనులందుకున్నారు. ఈ కార్యక్రమంలో జేబీ కళాశాల ప్రిన్సిపాల్ రాజగోపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆర్ మాల్యాద్రి, పీడీలు ప్రసాద్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నారాయణరాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

### సుప్రియకు 7 బంగారు పతకాలు :

తమ కళాశాల విద్యార్థినులు క్రీడల్లో సత్తా చాటుతుండడం సంతోషకరమని, వివిఎస్‌యు క్రీడల్లో కూడా పలు బంగారుపతకాలు సాధించారని డికెడబ్ల్యు కాలేజీ ప్రిన్సిపాల్ డా.గిరి అన్నారు. ఈనెల 13న కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విజేతలైన విద్యార్థినులను ఆయన అభినందించారు. ఎంఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సుప్రియ 7 బంగారు పతకాలు సాధించి వ్యక్తిగత చాంపియన్‌షిప్ సాధించడం విశేషమన్నారు. అదేవిధంగా బీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని జి.శ్రావణి అథ్లెటిక్స్‌లో 4 బంగారు పతకాలు, 3 రజత పతకాలు సాధించిందని, బిఎస్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్న రోజ్లిన్ 1 బంగారుపతకం, 3రజత పతకాలు కైవసం చేసుకుందని తెలిపారు. బీకాం ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు కె.హరిప్రియ లాంగ్‌జంప్‌లో, శిరీష హైజంప్‌లో రజత పతకాలు గెలుచుకున్నారని, మొత్తం 15 మంది విద్యార్థినులు వివిఎస్‌యు స్థాయి క్రీడల్లో తమ క్రీడాప్రతిభను నిరూపించుకున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పీడీ సి.విజయకళ, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు పి.ఉమామహేశ్వరి, డాక్టర్ వై.దివ్య, తమన్నా, అపర్ణ, పిఆర్‌ఓ కె.జోజి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పరిశుభ్రతపై ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి

## - కలెక్టర్ హరినారాయణన్



ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకుని పాఠశాలలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. ఈనెల 13న వెంకటాచలం మండలంలోని నిడిగుంటపాలెం జడ్పీ హైస్కూల్‌ను కలెక్టర్ సందర్శించి, పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి, వారి ప్రతిభను పరీక్షించారు. పాఠశాలలో నాడు-నేడు కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులను పరిశీలించి, వివరాలను సంబంధిత ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని చెప్పారు. విద్యార్థులందరూ యూనిఫామ్, బూట్లు తప్పనిసరిగా వేసుకునేలా, అందరూ క్రమశిక్షణతో బాగా చదువుకునేలా వారిని తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డెప్యూటీ డీఇఓ ప్రసన్నలక్ష్మి, తహశీల్దార్ నరేష్, ఎంఇఓలు మధుసూదన్, శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చలపతి తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

జిల్లాలో ఇటీవల మిచౌంగ్ తుఫాన్‌కు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో వాతావరణనికి అనుకూలించే విత్తనాల వడ్లను మాత్రమే రైతులకు ఇవ్వాలని, బయట షాపుల్లో విత్తనాల వడ్లు కొనుగోలు చేసిన రైతులకు 80 శాతం సబ్సిడీని వర్తింపచేయాలని బిజెపి 'నమామి గంగే' రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ కోరారు. ఇటీవల ఆయన నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌ను కలిసి తుఫాన్ ప్రభావంతో జిల్లాలో సుమారు 30 వేల ఎకరాల్లో వరి నార్లు దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్రంలో విత్తనాలవడ్లు కొరతగా ఉన్నాయని, బయట రాష్ట్రాల నుండి తీసుకువచ్చే విత్తనాలు, జిల్లా వాతావరణానికి సరిపడేవిగా ఉండేలా చూడాలన్నారు. నష్టపోయిన రైతులకు తగు ఆర్థికసాయం అందించాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి శ్రీనివాసులు, రాములు, కంచర్ల నారాయణ యాదవ్, నారాయణరావు, చింతగింజల సుబ్రమణ్యం, ప్రభాకర్ యాదవ్, కాళంగి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# యోగాలో కెఎన్నార్ విద్యార్థుల ప్రతిభ



జాతీయస్థాయి యోగాలో నెల్లూరు బీవీనగర్‌లోని కెఎన్నార్ నగర పాలక సంస్థ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో రాణించి ప్రథమస్థానంలో నిలిచి పాఠశాల పేరు నిలబెట్టారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయప్రకాష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈనెల 13న పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించి విజేతలైన విద్యార్థులను ఆయన మెచ్చుకున్నారు. గుంటూరులోని నాగార్జున యూనివర్శిటీలో నేషనల్ యోగాసన స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో తమ విద్యార్థులు జి.సరయు, స్రవంతి, భువనకృతి, వంశీజశ్వంత్, లోకేష్‌లు ప్రథమ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకు పంజాబ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు వీరు ఎంపిక కావడం విశేషమని, జాతీయస్థాయిలో కూడా రాణించి జిల్లాపేరు నిలబెట్టాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల పీఇటి గాయత్రి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# న్యాయవాదుల నిరసన ర్యాలీ



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టానికి వ్యతిరేకంగా నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13న న్యాయవాదులు నిరసన ర్యాలీ చేపట్టారు. కోర్టు విధులను బహిష్కరించి ప్లకార్డులు చేతపట్టి నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఆ చట్టాన్ని అమలులోకి తెస్తే సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులకు గురవుతారని ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.ఉమామహేశ్వర్‌రెడ్డి, పి.సుందరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం, జిల్లా కోర్టు వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించి, ఆ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ కలెక్టరేట్‌లోని అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు.

# వేలాదిమందికి ఉపాధినిస్తున్న శ్రీసిటీ

## - కొనియాడిన ఏపీ ప్రెస్ అకాడమి ఛైర్మెన్ కొమ్మినేని




అంతర్జాతీయస్థాయి పారిశ్రామిక వాడగా ప్రఖ్యాతిచెందిన శ్రీసిటీని ఇటీవల రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మెన్ కొమ్మినేని శ్రీనివాసరావు సందర్శించి, శ్రీసిటీ పారిశ్రామిక ప్రగతి గర్వకారణమని, అందుకు శ్రీసిటీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి చేస్తున్న కృషి అమోఘమని కొనియాడారు. శ్రీసిటీ ద్వారా రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. 28 దేశాలకు చెందిన 210 పరిశ్రమలు శ్రీసిటీలో ఏర్పాటు కావడం అపూర్వమన్నారు. దేశంలో పెట్టుబడులకు అనువైనవిగా విదేశీ పారిశ్రామికవేత్తలు భావించే 10 ముఖ్యప్రాంతాల్లో శ్రీసిటీ ఒకటిగా నిలవడం హర్షదాయకమని, ఇక్కడున్న పరిశ్రమల ద్వారా వేలాదిమందికి ఉపాధి లభిస్తోందన్నారు. అనంతరం రవీంద్ర సన్నారెడ్డిని కొమ్మినేని దుశ్శాలువతో సన్మానించారు. తొలుత, కొమ్మినేనికి రవీంద్ర సన్నారెడ్డి స్వాగతం పలికి, సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఓయస్డీ ఎస్.శ్రీనివాస జీవన్, శ్రీసిటీ జీఎం రవికృష్ణ పాల్గొన్నారు.

## బ్రహ్మేశ్వరునికి అన్నాభిషేకం

ఈనెల 11న కార్తీకమాసం నాల్గవ సోమవారం సందర్భంగా మనుబోలు చెరువుగట్టుపై వెలసివున్న శ్రీ కామాక్షిదేవి సమేత బ్రహ్మేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు సాయికుమార్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించారు. ఉభయకర్తలుగా ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి-సుజాతమ్మ దంపతులు పాల్గొన్నారు.

# అది ఉత్తరం.... ఇది దక్షిణం!

అది ఉత్తరం.... ఇది దక్షిణం!

'ఉత్తరం...', 'దక్షిణం....'

అక్రమ జీవన పద్ధతుల్లో బతకడానికి అలవాటు పడిన వారికి, చట్టబద్ధ జీవనం సాధ్యం కాని అభాగ్యులకూ ఈ రెండు పదాలూ సుపరిచితాలే.

నిద్ర లేచింది మొదలు, దిన చర్య ముగించుకుని నిద్రకు ఉపక్రమించే వరకు.... ఈ రెండు పదాల్లో ఏదో ఒక దానితో పని పడని వారిని మహానుభావులుగా భావించి, చేయెత్తి నమస్కరించవచ్చు.

అయితే 'ఉత్తరమో', కాకపోతే 'దక్షిణమో' లేకుండా ముఖ్యమంత్రులు కాలేరు. మంత్రులు కాలేరు. ఎంఎల్ఏలు, ఎంపీలు కాలేరు. అసలు పార్టీల టిక్కెట్లు కూడా రావు. ప్రభుత్వ ఉద్యోగాలకు, తరువాత.... లాభదాయక పోస్టింగ్‌లకు 'ఉత్తరము', 'దక్షిణ'మూ రెండూ ప్రధానమని అనుభవజ్ఞులు వాక్రుస్తూ ఉంటారు. ప్రధానంగా ప్రభుత్వం మీదపడి బతికేవారు ఏ కేటగిరీకి చెందిన వారికైనా ఈ రెండు పదాల్లో ఏదో దానిపైనో...., కాదంటే రెండింటి పైనో ఆధారపడడం తప్పనిసరి. మొదటి దానితో 'పని' అవ్వకపోతే, రెండోది రంగ ప్రవేశం చేస్తుంది. ఇచ్చుకోవడమో.... పుచ్చుకోవడమో లేకుండా కుదరదు.

అందుకే, మనకు 'ఉత్తరం', 'దక్షిణం' అనే పదాలతో విశేషమైన పరిచయం ఉంది. నిజానికి, ఈ పదాలను నోటితో కూడా పలకాల్సిన పని లేదు, మొహకవళికలతో, చేతి సంజ్ఞలతోనే కథ నడిపించేయవచ్చు.

కానీ, దేశము, ప్రజలు, పాలన విషయానికి వస్తే, ఈ రెండు పదాలూ ఒకటి కాదు. పరస్పరం భిన్న ధృవాలు. ప్రతి విషయంలోనూ భిన్నమే.

భౌగోళిక స్వరూపంలో భిన్నం. బాగా కండలు తిరిగిన శరీరంతో మల్లయోధుడిలా ఉండే వ్యక్తికి పోలియో వచ్చినట్టుగా....కాళ్ళు సన్నగా... వీలగా ఉంటే ఎలా ఉంటాడో... దేశ భౌగోళిక స్వరూపం అలా ఉంటది.

పౌరుల ఆచార, వ్యవహారాలలో ఉత్తరాది వారికి... దక్షిణాది వారు పూర్తి భిన్నం. ఆలోచనా తీరులు భిన్నం. రాజకీయ దృక్పధాలు భిన్నం. జీవన శైలి... ప్రమాణాల్లో భిన్నం.

ఉత్తర భారతానికి, దక్షిణ భారతానికీ ఫలానా అంశంలో ఈ పోలిక ఉంది.... రెండు చోట్లా ఒకే విధంగా ఉంటాయి అని చెప్పడం అంత తేలిక కాదు. బాగా ఆలోచించి చెప్పాల్సి ఉంటుంది తప్ప, అనువుగా చెప్పడం కష్టం.

అయినప్పటికీ దక్షిణాది భారతానికి ఉత్తర భారత ప్రమేయం లేకుండా ఒక్క రోజు గడవదు. ఉత్తరాది వాళ్ళు మమ్మల్ని ఎక్కి తొక్కుతున్నారు అనే భావం దక్షిణాది ప్రాంతాలలో ఇటీవల కాలంలో పెరుగుతోంది. దక్షిణాది వారికి ఇటువంటి అసంతృప్తి వస్తుంది జాగ్రత్త అని డాక్టర్ అంబేద్కర్.... రాజ్యాంగ నిర్మాయాత్మక దశలోనే చెప్పారు.

మన రోడ్లు మనం వేసుకోలేము, ఢిల్లీ అనుమతులు లేకుండా. మన కాలువ మనం తవ్వుకోలేము, ఢిల్లీ అంగీకారం లేకుండా. మన బ్రిడ్జి మనం కట్టుకోలేము, ఢిల్లీ ప్రమేయం లేకుండా. అసలు మన బతుకు మనం బతకలేం, ఉత్తరాది జపం లేకుండా. అందుకే, ఉత్తరాది వాళ్ళ దయాదాక్షిణ్యాల కోసం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ అంతగా తహ తహలాడుతోంది. కానీ, ఉత్తర భారతం హాయిగా బతకగలదు, దక్షిణ భారతం ప్రస్తావన అనేదే లేకుండా. (అంటే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రస్తావన లేకుండా మోడీ కింగు లాగా రాజకీయం చేయగలరు అని అర్థం)

మరో రకంగా చెప్పాలి అంటే.. ఉత్తర భారతావని, దక్షిణ భారతవని రెండూ కూడా తెలంగాణ, ఆంధ్ర లాంటివి. హైదరాబాద్ లేకుండా.... ఆంధ్రకు బతుకు లేదు. కానీ, ఆంధ్రపై ఆధారపడకుండా తెలంగాణ దర్జాగా బతికేయగలదు. ఆంధ్రకు చెందినవారు లక్షల్లో తెలంగాణలో నివసిస్తున్నారు. తెలంగాణకు చెందినవారు వందల్లో కూడా ఆంధ్రలో నివసించడం లేదు. తెలంగాణలో మాట్లాడేది నిజాం తెలుగు యాస. ఆంధ్ర జనానికి ఒక పట్టాన అర్ధం కాదు. తెలంగాణ గ్రామీణ జీవన రీతులు వేరు. ఆంధ్రలో వేరు.

అలాగే, ఉత్తర భారతానికీ, దక్షిణ భారతానికీ అంత తేడా ఉంది. దేశాన్ని మధ్యలోకి విభజిస్తున్న వింధ్య పర్వతాలకు ఉత్తరం వైపు ఉన్నది ఉత్తర భారతం. వారంతా ఆర్యులు. వింధ్య పర్వతాలకు దక్షిణం వైపు ఉన్నదంతా దక్షిణ భారతం. మనమంతా ద్రావిడులం. ద్రావిడులకు బుర్ర తక్కువ అని ఆర్యుల భావన. వారు సూపరియర్ రేస్ అనేది వారి లెక్క, వారి భాష హిందీ. దక్షిణాదిలో ముస్లిమేతరులలో హిందీ వాసన కూడా గిట్టదు.

మన నాయకులకు హిందీ మాట్లాడడం తెలియక పోతే ఢిల్లీలో దమ్మిడీకి చెల్లరు. ఉత్తర భారతానికి..., దక్షిణ భారతానికి ఇన్ని వైరుధ్యాలు ఉన్నాయి.

ఇటువంటి అనేకానేక కారణాల ఫలితంగా దక్షిణ భారతంపై ఉత్తరాది నాయకుల వివక్షపూరిత వ్యవహారశైలితో ఈ భేద భావం దక్షిణ భారతంలో ఇటీవలి కాలంలో బాగా వేళ్ళూనుకుంటోంది.

మన పవన్ కళ్యాణ్ కూడా బీజేపీపై బాగా చిరాకుపడుతూ, చిర్రుబుర్రులాడే రోజుల్లో 'దక్షిణాది' స్వతంత్రత, ఆత్మ గౌరవం గురించి బాగా గట్టిగా మాట్లాడారు కూడా. బీజేపీని ఇప్పటికీ ఉత్తరాది రాజకీయపార్టీగానే రాజకీయాలలో భావిస్తూ ఉంటారు. వింధ్య పర్వతాలు దాటి అది కిందకు రావడం లేదు. మన ఆంధ్ర బీజేపీ నేతలు కూడా నరేంద్ర మోడీ అష్టోత్తర నామావళి, అమిత్ షా పంచరత్నావళితోనే రాజకీయాలు వెళ్ళదీస్తూ ఉంటారు. ఉత్తరాదిని ఆలంబనగా చేసుకుని బీజేపీ దేశం మొత్తం మీద చక్రం తిప్పుతుంటే రాజకీయ చరమాంకానికి చేరుకున్న కాంగ్రెస్ దక్షిణాది మీద ఆశలతో తన ఉనికిని కాపాడుకోడానికి ప్రయత్నిస్తోంది. దక్షిణాదిని ఊతకర్రగా ఉత్తరాదిలో చొరబడడానికి ప్రయత్నిస్తోంది.

దక్షిణాదిన ఉన్న నాలుగయిదు పెద్ద రాష్ట్రాలలో... రెండు (కర్ణాటక, తెలంగాణ) కాంగ్రెస్ పాలనలోనే ఉన్నాయి. మూడోది తమిళనాడులో డీఎంకేతో కలిసి అధికారంలో ఉంది. కేరళలో






"అనుకూల శత్రువు" సిపిఎంతో కలిసి, "ఇండియా" కూటమిలో ఉంది.

అయినప్పటికీ ఉత్తరాదిలో బీజేపీకి దరిదాపుల్లో కూడా కాంగ్రెస్ లేదు. దక్షిణాదిలో కాంగ్రెస్‌కు దరిదాపుల్లో కూడా బీజేపీ లేకపోవడం ఒక రాజకీయ వైచిత్రిగా చెప్పవచ్చు.

మొన్న నాలుగు పెద్ద రాష్ట్రాలకు ఎన్నికలు జరిగాయి కదా! ఉత్తరాదిన ఉన్న రాజస్థాన్, మధ్య ప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో పాలనాధికారాన్ని బీజేపీ ఎగరేసుకు పోయింది. 56 అంగుళాల ఛాతి కాస్తా 65 అంగుళాలకు బాగా ఉబ్బింది.

ఉత్తరాదిలో ఒక్క హిమాచల్‌ప్రదేశ్‌లోనే కాంగ్రెస్ అధికారం ఉంది.

అందువల్ల, దేశ స్వాతంత్ర ఉద్యమం ఎలా సాగిందో తెలియని బీజేపీ పార్టీయేమో ఉత్తరాది పార్టీగానూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ ఏమో దక్షిణాది పార్టీగానూ తయారయ్యాయి.

(అయితే, కాంగ్రెస్ నాయకత్వం కూడా ఉత్తరాది కుటుంబం చేతుల్లోనే ఉంది.)



ఈ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వచ్చే మూడు, నాలుగు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయి.

ఈ ఎన్నికల్లో... దక్షిణాదిన బీజేపీని కాంగ్రెస్‌పార్టీ తుడిచి పెట్టేస్తుందనే అంచనాలు దేశ రాజకీయవర్గాల్లో ఉన్నాయి.

ఇప్పుడు ఉత్తర భారతాన్ని కాంగ్రెస్‌పార్టీ నుంచి బీజేపీ విముక్తి చేస్తున్నట్టుగానే 1977లో కూడా 'జనతా ప్రయోగం' కాంగ్రెస్‌పార్టీని ఉత్తరాదిలో తుడిచి పెట్టేసింది. కానీ, దక్షిణాదిలో మాత్రం జనతా పార్టీ వేలు పెట్టలేకపోయింది.

1977లో లోక్‌సభకు ఎన్నికైన మొత్తం 154 మంది కాంగ్రెస్ సభ్యుల్లో.... దక్షిణాదికి చెందినవారు.... ఏకంగా 94మంది ఉన్నారు. వీరంతా ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక వగైరా రాష్ట్రాల నుంచి గెలిచారు. ఉత్తరాదిని ఊపేసిన జనతా పార్టీ దక్షిణాదిన కేవలం మూడు – మూడంటే మూడు సీట్లు గెలిచింది.

అదీ, ఉత్తరాది వారి రాజకీయ ఆలోచనా సరళికి, మన ఆలోచనా సరళికి ఉన్న భేదం. దక్షిణాది ఐడెంటిటీ, ఆత్మ గౌరవాన్ని ఉత్తరాది రాజకీయం నుంచి రక్షించడానికి మన నేతలు ఒక ముఖ్య రాజకీయ లక్ష్యంగా చేపట్టి ముందుకు కదలాల్సిన తరుణం ఆసన్నమైంది. ఇందుకోసం దక్షిణాదిలో దక్షిణాది పార్లమెంటు ఏర్పాటు చేయించడంతో పాటు సుప్రీం కోర్టు బెంచ్‌ని కూడా ఏర్పాటు చేయించాలి. దానివల్ల ఢిల్లీపై ఆధారపడడం చాలావరకు తగ్గుతుంది.

లేకపోతే...! దేశ సమగ్రతకు ఎటువంటి భంగమూ వాటిల్లకుండా, మరో పద్ధతిలో దక్షిణాది గౌరవాన్ని కాపాడవచ్చు.

విదేశాంగ, కరెన్సీ నిర్వహణ, బ్యాంకింగ్, రైల్వేస్, పోస్టల్ సర్వీసెస్, దేశ రక్షణ వంటి వాటి నిర్వహణ మొత్తం దేశానికి వర్తించే విధంగా ఢిల్లీ చేతులలో ఉంచి... ఉత్తర భారత్, దక్షిణ భారత్‌గా ఎవరికి నచ్చిన పాలన వారు చేసుకునే ఏర్పాటు ఏదైనా ఉండాలి. దక్షిణాది రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, పారిశ్రామిక, సామాజిక జీవనం ఉత్తరాది ఆసాముల ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉండాల్సిన అవసరం ఏముంది.

యునైటెడ్ కింగ్డమ్‌లో ఇంగ్లాండ్ పార్లమెంట్ వేరు. స్కాట్లాండ్ పార్లమెంట్ వేరు. దేశంగా మాత్రం అవి రెండూ ఒకటే. బ్రిటిష్ రాజరికానికి లోబడే ప్రజాస్వామిక ప్రక్రియ నడుస్తూ ఉంటుంది.

ఇక్కడ కూడా భారత రాష్ట్రపతే... ఇంగ్లండ్‌లో రాజు పోషిస్తున్న పాత్రనే పోషిస్తారు.

ఇటువంటి ఏర్పాటు ఏదో.... ఉత్తర భారత, దక్షిణ భారత రాజకీయ పాలక వ్యవస్థల మధ్య ఉండకపోతే, ఉత్తరాది పాలకుల ముందు దక్షిణ భారతానిది ద్వితీయశ్రేణి ఆస్తిత్వమే.


ఈ వివక్షకు పరిష్కారం కనిపెట్టాల్సిన చారిత్రాత్మక బాధ్యత దక్షిణాది నేతలపై ఉంది.

యూరోపియన్ యూనియన్‌లాగా ఇండియన్ యూనియన్ ఏర్పాటైతే... ఒకే సైన్యం, ఒకే కరెన్సీ, ఒకే విదేశాంగ విధానం ఒకే న్యాయ వ్యవస్థ, ఒకే రైల్వే వ్యవస్థ, ఒకే టెలి కమ్యూనికేషన్స్, ఒకే ఎన్నికల నిర్వహణ వ్యవస్థ వంటివి మినహా.... ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం.... తనని తాను పాలించుకునే వెసులుబాటు ఉండాలి. ఓ కాలువపై బ్రిడ్జి కట్టడానికి కేంద్రం అనుమతి ఎందుకు? మన పేదలకు ఉపయోగపడే ఆలోచనలు మనం ఎన్నుకున్న ప్రభుత్వాలు చేయలేవా? మన రాష్ట్రాల లోని అవినీతిపరులను మనం ఎన్నుకున్న ప్రభుత్వాల వ్యవస్థలు నియంత్రించలేవా? ఢిల్లీ నుంచి రావాలా? మన డీజీపీని మనం నియమించుకోలేమా?


ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళలోని ముఖ్యనేతలు (వారు అధికారంలో ఉన్నప్పటికీ, లేకపోయినప్పటికీ) ఒక చోట కూడి దక్షిణ భారతదేశ ఆత్మగౌరవానికి న్యాయం జరగాల్సిన అవసరంపై మేధోమధనానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం కనపడుతోంది.

- భోగాది వేంకట రాయుడు
bhogadirayudu2152@gmail.com

# కళ్యాణ వైభవం...!




నెల్లూరీయులకు 23 అంతస్తుల మేడను పరిచయం చేస్తున్న మన జిల్లావాసి
గిలకా నరేంద్ర - చంద్రికల కుమారుడు **పవన్ సాత్విక్ - మైథిలీరెడ్డి**
(పెద్దింటి రాజారెడ్డి - బృందల కుమార్తె)ల పరిణయం డిసెంబర్ 7వ తేదీ హైదరాబాద్‌లో వైభవంగా జరిగింది.
నూతన వధూవరులకు 'లాయర్' శుభాభినందనలు.




నెల్లూరు వాస్తవ్యులు పాలవల్లి మధుసూధనరావు - భవాని పద్మజల కుమార్తె
**లక్ష్మీ సింధుజ - మధు వంశీకృష్ణ**
(కందుకూరు వాస్తవ్యులు కోటు మల్లిఖార్జునరావు - సునీత కుమారిల కుమారుడు)ల కళ్యాణం
డిసెంబర్ 7న నెల్లూరులోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో జరిగింది. కొత్త జంటకు 'లాయర్' శుభాశీస్సులు.

# మార్పు మంచిదేగా!

(మొదటి పేజీ తరువాయి)

మార్పు జరిగిపోయిందనుకుంటే పొరపాటే... అని విశ్లేషకులు అంటున్నారు.

- జనంలో నుండి పుట్టిన జగన్ మళ్లీ జనంలోకి వచ్చేలా మారాలి.
- తాడేపల్లి క్యాంపులో ఎవరినీ కలవకుండా, ఎవరికీ అపాయింటుమెంట్లు ఇవ్వకుండా వుండే సి.ఎం అందరినీ కలిసేలా మారాలి.
- ఈ నాలుగున్నరేళ్లుగా సలహాదారులను తెర ముందు పెట్టి పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి తెరముందుకు తానే వచ్చేలా మారాలి.
- తన వద్దకు ఎవరైనా వచ్చి బయట జరిగే అరాచాకాలను చెప్పగలిగేలా తన శ్రేయోభిలాషులను దగ్గరకు చేర్చుకునేలా జగన్ మోహన్‌రెడ్డి మారాలి.
- అధికారంలోకి వచ్చిన రోజునుండి ఒక్క రోజు కూడా మీడియా ముందుకి రాని అధినేత, తానే స్వయంగా మీడియాతో మాట్లాడేలా మారాలి.
- జనంలో ఒకరిగా జనంలో తిరుగుతూ, తనకెదురుగా ఉన్న తనవారిని గుర్తించి, పలకరించి పరామర్శించే విధంగా యువ నాయకుడు మారాలి.
- నిజాలు దాచిపెట్టి తనని పరదాల పల్లకిలో కూర్చోబెట్టి భజన బృందం చేస్తున్న భజనలో ఉన్న అబద్ధాలను గ్రహించేలా జననేత మారాలి.
- తమ ప్రభుత్వంపై అసంతృప్తితో వున్న అధ్యాపకులు, మద్యం వ్యాపారులు, ఇసుక దళారులు, కాంట్రాక్టర్‌లు ఇలా అనేక విభాగాల వారి ఇబ్బందులను నేరుగా తెలుసుకునేలా పాలకుడు మారాలి.

ఇలా అనేక విషయాలలో ముందు లీడర్ మారాలి. అలా ఆయన మారగలిగితే మార్పు మంచిదే. కేవలం చెడ్డపేరు తెచ్చుకున్న అభ్యర్థులను మరో నియోజకవర్గానికి మార్చినంత మాత్రాన గెలిచేస్తారనుకుంటే పొరపాటే. దొంగ ఎక్కడైనా దొంగే. చెడ్డవారు ఎక్కడైనా చెడ్డవారే. అసమర్థులు ఎక్కడైనా అసమర్థులే. నియోజకవర్గం మారినంత మాత్రాన వారి బుద్ధి మారుతుందా...?

2019లో కోటి ఆశలతో జగన్‌మోహన్‌రెడ్డికి అధికారం కట్టబెట్టారు ఆంధ్ర ఓటర్లు. ప్రతి ఇంటి నుండి ప్రజలు ఒక సైన్యంలా కదిలొచ్చి ఓటింగులో పాల్గొన్నారు. టీడీపీ పాలనని మట్టుబెట్టడం, జగన్‌కి అధికారం కట్టబెట్టడమే లక్ష్యంగా తరలివచ్చారు. ఈసారి అలా జరిగే అవకాశాలు లేవంటున్నారు విశ్లేషకులు. ఒకవేళ అవతలి పార్టీకి ఓటేయడం తమకి ఇష్టం లేకపోతే అసలు ఓటింగుకు వెళ్లకుండా అయినా ఉంటారు కాని, వైసీపీకి మాత్రం వేయం అని ఓ వర్గం భీష్మించుకునే అవకాశాలు లేకపోలేదన్న మాట విశ్లేషకుల నుండి వినపడుతోంది. ఇలాంటి అనేక విషయాలు దృష్టిలో పెట్టుకుని వైసీపీ అధినేత మారితే మొత్తం ఆ పార్టీ అంతర్గత వ్యవస్థలోనూ, నిజమైన వైసీపీ అభిమానుల ఆలోచనలలోనూ ఊహించని మార్పు వస్తుందన్నది విశ్లేషకులు వ్యక్తం చేస్తున్న అభిప్రాయం.

## ఇతర పార్టీలలో కూడా మార్పుపై దృష్టి ...!

ఇక, ఈ మార్పు... తెలుగుదేశం, జనసేన, బీజేపీ వ్యవహారశైలిలో కూడా కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. రాష్ట్రంలో రాబోయేది 'తెలుగు దేశం ప్రభుత్వం.... తెలుగు దేశం ప్రభుత్వం....' అంటూ గతంలో గోలపెడుతూ వచ్చిన చంద్రబాబునాయుడు, నారా లోకేష్, ఇతర టీడీపీ నాయకులు... ఇప్పుడు "తెలుగు దేశం -జనసేన ప్రభుత్వం" అంటున్నారు. ఆ రెండు పార్టీల వర్గాలుకూడా మానసికంగా సన్నద్ధమయ్యాయి.

ప్రస్తుత పరిస్థితులలో ఇది ఒక వ్యూహాత్మక అడుగని విశ్లేషకులు అంటున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయ వైఖరిలో కూడా పూర్తి మార్పు కనపడుతోందంటున్నారు. తన "సోలో యాక్షన్" సినిమాలలోనే గానీ, రాజకీయాలలో కుదరదనే విషయం ఆయనకు అర్థం కావడానికి పది సంవత్సరాలు పట్టింది.

తెలుగుదేశం పార్టీ ఇచ్చినన్ని స్థానాలు, "మహా ప్రసాదం" అంటూ పుచ్చుకుని, టీడీపీతో కలిసి పోటీ చేయాలని పవన్ కళ్యాణ్ డిసైడ్ అయ్యారు. టీడీపీతో పొత్తు గిట్టనివారు, పార్టీ నుంచి బయటకు వెళ్లిపోవచ్చునని ఆయన తెగేసి చెప్పారు. పవన్ కళ్యాణ్ రాజకీయ దృక్పథంలో వచ్చిన ఈ మార్పు, జనసేన మంచికే అని క్షేత్రస్థాయి జనసేన అభిమానులు సంతోషపడుతున్నారని విశ్లేషకులు చెప్తున్నారు.

ఇక, బీజేపీలో కూడా "తరం మార్పు" రాజకీయాలు మొదలైనట్టు స్పష్టమవుతోంది. ఇటీవల జరిగిన ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ గెలిచిన విషయం తెలిసిందే. గెలిచాక ఇక తిరుగేముంటుంది. అయితే, ఈ మూడు రాష్ట్రాలలోనూ లబ్ధప్రతిష్టులైన మాజీ ముఖ్యమంత్రులు ఉన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో రమణసింగ్, మధ్యప్రదేశ్‌లో శివరాజ్ సింగ్, రాజస్థాన్‌లో వసుంధర రాజే సింధియాను నరేంద్ర మోడీ పక్కన బెట్టేసి, మూడు కొత్త పేర్లను తెరమీదికి తెచ్చారు.

ఈ మార్పు - తరం మార్పుకు సూచికగా విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

మొత్తం మీద, అన్ని రాజకీయ పార్టీలలోనూ "మార్పు" ధోరణులు స్పష్టంగా కనపడుతున్నాయి.

ఈ తరుణంలో ఎవరి స్థాయిలోవారు 'ఎక్కడ నెగ్గాలో... ఎక్కడ తగ్గాలో' తెలుసుకుని 2024 బరిలో దిగితే పోరు జోరుగా ఉంటుంది!

# అయ్యప్పస్వామికి వైభవంగా.. శత కలశాభిషేకం



నెల్లూరు వేదాయపాళెంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానంలో ఈనెల 13న స్వామివారికి ఆలయ అర్చకులు వైభవంగా శత కలశాభిషేకం నిర్వహించారు. తొలుత స్వామివారికి సుప్రభాతం, పాలాభిషేకం, గణపతి హోమం, ఉష:పూజ, శత కలశ అర్చన, కలశ ప్రాకారోత్సం నిర్వహించిన తర్వాత విశేష పుష్పాలతో పుష్పాభిషేకం చేశారు. తదుపరి శ్రీవేలి ఉత్సవం, సాయంత్రం మహాదీపారాధన, భగవతిసేవ, అత్తాళపూజ, పడి కర్పూర సేవలు కన్నులపండువగా జరిగాయి. ఈ సందర్భంగా, మధ్యాహ్నం అన్నదానం రాత్రి అయ్యప్పలకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు. దాతలు దేవళ్ల శ్రీనివాసులురెడ్డి–నిర్మలమ్మ దంపతులు, దేవళ్ల శ్రీధర్‌రెడ్డి–సుప్రజా దంపతులు, వరిదిరెడ్డి హరినాథ్‌రెడ్డి–మైథిలి దంపతులు, కాత్యాయని–హిమవంత్‌రెడ్డి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఆలయ అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, కత్తి మోహన్‌రావు, బొగ్గుల మురళీమోహన్‌రెడ్డి, కేజీ శంకరన్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## శ్రీ మహావిష్ణువుకు పుష్పాభిషేకం :

శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మహావిష్ణుస్వామివారికి మండల పూజల సందర్భంగా ఆలయ అర్చకులు ఘనంగా పుష్పాభిషేకం నిర్వహించారు.

# బాలు జ్ఞాపకంగా.. 15న విశాఖలో సంగీత విభావరి



భారతీయ సినిమా గాయకుడు, గానగంధర్వుడు, నెల్లూరు ముద్దుబిడ్డ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మొదటిపాట రికార్డింగ్ జరిగిన రోజును పురస్కరించుకుని విశాఖపట్నంలోని బాలు మిత్రబృందం వారు సంగీత విభావరి ఏర్పాటుచేస్తున్నారు. 1966 డిసెంబరు 15న 'శ్రీశ్రీశ్రీ మర్యాదరామన్న కథ' చిత్రంలో బాలు పాడిన తొలిపాట రికార్డింగ్ జరిగింది. నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ బాలు మిత్రులు డా.రావిప్రోలు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి విశాఖ పబ్లిక్‌లైబ్రరీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. క్రియేటివ్ కామెడీ క్లబ్–విశాఖ వారి సౌజన్యంతో ఏర్పాటయ్యే ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాలు తనయుడు, ప్రముఖ గాయకుడు ఎస్పీ చరణ్, ఆంధ్ర యూనివర్శిటీ మాజీ రెక్టార్ ప్రొ.ఏ.ప్రసన్నకుమార్, విశాఖ రసజ్ఞవేదిక అధ్యక్షులు డా. జి.రఘురామారావు విశిష్ట అతిథులుగా పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సంగీత విభావరిలో ప్రముఖ గాయనీ గాయకులు ఎం.రాము, ఎస్.నాదప్రియ పాల్గొని అమరగాయకుడు బాలు పాడిన పలు పాటలను గానం చేస్తారని పేర్కొన్నారు.

# చరిత్రాత్మకం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టికల్‌ను రద్దుచేయడం, తద్వారా ప్రగతికి బాటలు వేయడం తప్ప మరో మార్గాంతరమే లేదని బీజేపీ ప్రభుత్వం ఎప్పుడో నిర్ధారించుకుంది. ఆ బృహత్కార్యాన్ని ఎట్టకేలకు 2019 ఆగస్టు 5న ప్రధాని మోడీ సారథ్యంలో మహత్తరంగా నిర్వర్తించి జమ్ముకశ్మీర్‌లో తిరిగి శాంతి వెల్లివిరిసేందుకు మార్గాన్ని సుగమం చేసింది. తాజాగా సుప్రీంకోర్టు కూడా ఆ ఆర్టికల్ రద్దు సబబేనంటూ తీర్పుచెప్పడంతో ఆ తీర్పు చిరస్మరణీయంగా..చరిత్రాత్మకంగా నిలిచింది. దేశంలోని అన్ని రాష్ట్రాల వలె ఇక జమ్ముకశ్మీర్ కూడా అన్ని విఘ్నాలు తొలగిపోయి.. అభివృద్ధిపథంలో పయనించడానికి ఇప్పుడు పూర్తిస్థాయిలో అన్నివిధాలా వాతావరణం అనుకూలించినట్లే!..

# ఆర్టీసీ ఉద్యోగుల ఆందోళన

ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన తర్వాత నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోవడం విచారకరమంటూ నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయు) ఆధ్వర్యంలో ఈనెల 12న నెల్లూరులోని ప్రధాన ఆర్టీసీ బస్టాండ్‌లోని గ్యారేజీ వద్ద ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. విలీనం తర్వాత సమస్యలు ఎక్కువయ్యాయని, నిబంధనల పేరుతో బదిలీలు చేయకపోవడం, ఉద్యోగ భద్రత కల్పించకపోవడం వంటి సమస్యలను యూనియన్ నాయకులు ప్రస్తావించారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్‌ను వెంటనే చెల్లించాలని కోరారు. ఎన్ఎంయు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పిఎస్ రెడ్డి, నాయకులు లుక్సన్, చెంచయ్య, రామ్‌ప్రసాద్, ఉదయ్‌శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభగిరిపట్నంలో
# మైనింగ్ రద్దు చేయండి

పొదలకూరు మండలంలోని ప్రభగిరిపట్నం ఎంతో చరిత్రాత్మకమైన ప్రాంతమని, పురాతన కాలం నుంచి ఈ ప్రాంతానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, నూటొక్క బావులు.. నూటొక్క దేవాలయాలు వెలసి విలసిల్లిన ఈ ప్రాంతంలో మైనింగ్‌కు అధికారులు అనుమతులు ఇవ్వవద్దని గ్రామస్తులు కోరుతున్నారు. మైనింగ్ జరిగితే ఈ ప్రాంతం నష్టాలకు గురవుతుందని, కనుక ఉన్నతాధికారులు అన్నికోణాల్లో పరిశీలించి మైనింగ్‌ను రద్దుచేయించాలని వారు కోరుతున్నారు.

## పోర్టు ఆధ్వర్యంలో..
# గ్రామాలకు మంచినీళ్ళు



తుఫాన్ కారణంగా మంచినీళ్ళు లేక అవస్థలు పడుతున్న ముత్తుకూరు మండలంలోని పలు గ్రామాల ప్రజలకు ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఇఓ జేజే రావు సూచనల మేరకు పోర్టు సిబ్బంది మంచినీటిని ట్యాంకర్లతో సరఫరా చేశారు. మండలంలోని గుమ్మళ్ళదిబ్బ, పాతూరు, కొత్తూరు, తమ్మినపట్నం, వరగలి, లింగవరం గ్రామాల్లో ప్రజలకు నీళ్ల సరఫరా చేయడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. పోర్టు కార్పొరేట్ వ్యవహారాల విభాగం అధిపతి గంటా వేణుగోపాల్, వాటర్ డిపార్ట్‌మెంట్ మేనేజర్ శివయ్య తదితరుల ఆధ్వర్యంలో ప్రజలకు తాగునీటి సరఫరా జరిగింది.

# ప్రభుత్వ సాయం అందింది

ఇటీవల తుఫాన్‌కు నష్టపోయిన తమకు ప్రభుత్వం అందించిన నగదు సాయం అందిందని బాధితులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.2500 సాయాన్ని బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలోని 11, 15, 18 వార్డులకు సంబంధించిన తుఫాన్ పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు ఈనెల 9న అందజేశారు. కౌన్సిలర్లు మోర్ల జయంతి, సంతమ్మ, నాయకులు భారత్‌కుమార్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు ఏవీ?
## -- పిఆర్‌టియు నేత ఆందోళన --

జిల్లాలోని 23 జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న సుమారు 200 మంది ఉపాధ్యాయులకు నేటికీ ఇంక్రిమెంట్లు ఇవ్వకుండా, వారిచేత ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకోవడం ఏమిటని పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.తిరుమలయ్య ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని అనేక ఉన్నతపాఠశాలల్లో కళాశాలలు ఏర్పాటుచేసి, అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులనే అదనపు బాధ్యతల కింద నియమించారే తప్ప, వారికి ఎలాంటి ఉద్యోగోన్నతిని ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఉపాధ్యాయులకు ఒక ఇంక్రిమెంట్ ఇస్తామని చెప్పి, నియమకాలు జరిగిన తర్వాత ఆ సంగతిని పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ఏడు నెలలు గడుస్తున్నా ఇంక్రిమెంట్లు ఇవ్వకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## బాలాజీనగర్ ఇన్‌స్పెక్టర్‌గా వీరానాయక్

నెల్లూరులోని బాలాజీనగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ కె.రాములునాయక్‌ను రేంజ్ విఆర్‌కు బదిలీచేస్తూ గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు ఇటీవల ఉత్తర్వులిచ్చారు. ఆ స్థానంలో బాపట్ల సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ వీరానాయక్‌ను నియమించారు.

# తెలంగాణలో కాంగ్రెస్ రావడం శుభ పరిణామం
## - డీసీసీ నేత చేవూరు



తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి రావడం కాంగ్రెస్‌కు శుభ పరిణామమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ అదే స్ఫూర్తితో విజయం సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఈనెల 9న నెల్లూరులోని ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, దేశంలోని అనేక ఉన్నతమైన పదవులను సైతం త్యజించి ప్రజాసేవకు అంకితమైన నాయకురాలు సోనియాగాంధీ అని కొనియాడారు. ఇప్పుడు కేంద్రంలో-రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, వైకాపా ప్రభుత్వాలు నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఇటీవల వచ్చిన మిచౌంగ్ తుఫాన్ బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ఇలాంటి ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు కాంగ్రెస్ హయాంలో ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకునేవారని ఆయన చెప్పారు. తుఫాన్ బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. పీసీసీ ఉపాధ్యక్షులు సీవీ శేషారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు తలారి బాలసుధాకర్, నాయకులు ఉడతా వెంకట్రావు, షేక్ ఫయాజ్, శ్రీనివాసులురెడ్డి, అనిల్‌కుమార్, గణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టాలపై శ్వేతపత్రం ప్రకటించండి
## - సీపీఐ నేత దామా అంకయ్య డిమాండ్

మిచౌంగ్ తుఫాన్ ధాటికి నష్టపోయిన పంట నష్టాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్‌చేశారు. ఇటీవల కావలిలోని జర్నలిస్ట్‌క్లబ్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తుఫాన్ దెబ్బకు మిరప, పొగాకు, అరటి తదితర పంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సొంతజిల్లా అయినప్పటికీ నెల్లూరుజిల్లాలో రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. సోమశిల డ్యామ్ నీటిని నాన్‌డెల్టా ప్రాంతాల్లోని రైతులకు కూడా అందివ్వాలన్నారు. కావలిలో పశువులు నీళ్ళు తాగేందుకు ఏర్పాటుచేసిన నీళ్ళగుంటల్ని కూడా కొందరు అక్రమార్కులు ఆక్రమించుకుంటున్నా ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం ఏమిటని ఈ సందర్భంగా సీపీఐ నాయకులు ప్రశ్నించారు. తుఫాన్‌కు చేనేతరంగం తీవ్రంగా నష్టపోయిందని, బాధితులందరినీ ఆదుకునేందుకు ప్రభుత్వం సమాయత్తం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు కొప్పర్తి నాగరాజు, దర్గాబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలివ్వాలి
## యూనియన్ నాయకురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ



ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలివ్వాలని, జిల్లాలో ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న ఈ కార్యకర్తలకు ఎంత కాలం గడిచిపోతున్నా సరైన వేతనాలు లేవని, దీంతో వారి కుటుంబాల్లో ఇబ్బందులు తప్పడం లేదని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ ఆందోళన వ్యక్తం చేశారు. ఆశా కార్యకర్తలపై పనిభారం తగ్గించాలని, వారిని కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌గా ప్రభుత్వం గుర్తించాలని ఆమె డిమాండ్ చేశారు. ఆ మేరకు ఇటీవల ఆమె నెల్లూరులో డిఆర్‌ఓ లవన్నకు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పెంచలయ్యకు వినతిపత్రాలు సమర్పించారు. ఆశా కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, కోవిడ్ మహమ్మారి వ్యాధికి గురై మరణించినవారి కుటుంబాలకు ప్రభుత్వం రూ. 10లక్షల పరిహారాన్ని వెంటనే అందించాలని వారు కోరారు. తమ డిమాండ్ల సాధన కోసం ఈనెల 14, 15, 16 తేదీల్లో కలెక్టరేట్ వద్ద ధర్నాందోళన, వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించనున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాళ్ళు సుజాత, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరలకు ప్రత్యేకంగా రిజర్వేషన్ కల్పించాలి



రాష్ట్రంలోని వడ్డెరలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి వడ్డెరల అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలని 'వడ్డెర మహా పాదయాత్ర' చేస్తున్న వడ్డెర సంఘం నాయకులు అమర్‌నాథ్ కోరారు. ఇటీవల వడ్డెరల పాదయాత్ర తిరుమల నుంచి ప్రారంభమై మనుబోలు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయవాడకు తమ పాదయాత్ర సాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 35 లక్షలమంది వడ్డెరలున్నారని, వారికి అన్ని సదుపాయాలు కల్పించాలని, ముఖ్యంగా రాజకీయప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఓబీసీఐయు రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# టూకీగా...

## గుడ్లూరులో గర్భిణులకు వైద్యపరీక్షలు

మండలకేంద్రమైన గుడ్లూరులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవల 40 మంది గర్భిణులకు వైద్యులు వైద్య పరీక్షలుచేసి తగుసలహాలు సూచనలిచ్చారు. 'ప్రధాని సురక్షిత మాతృత్వ అభియాన్' పథకంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో పోషకాహార ప్రాధాన్యతను వారికి వివరించారు. సిహెచ్ఓ భాస్కర్‌రావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదలకూరులో శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం

పొదలకూరులో ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అర్చకులు ఇటీవల ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపక మండలి వారు పర్యవేక్షించారు.

## బ్రహ్మదేవంలో వలంటీర్లకు కిట్లు

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజెప్పాలంటూ 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం కింద ముత్తుకూరు మండలం బ్రహ్మదేవంలో ఈనెల 11న వలంటీర్లు, గృహసారథులకు సంబంధిత సమాచారంతో కిట్లు అందజేశారు. ఎంపీపీ సుగుణ, సర్పంచ్ సుధాకర్, జడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, ఎంపీడీఓ లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు.

## వెంకటాచలం జడ్పీ పాఠశాల తనిఖీ

మండల కేంద్రమైన వెంకటాచలం జడ్పీ ఉన్నత పాఠశాలను ఈనెల11న రాష్ట్ర ఎస్‌సిఆర్‌టి డైరెక్టర్ డాక్టర్ బి.ప్రతాప్‌రెడ్డి తనిఖీచేసి రికార్డులు పరిశీలించారు. పాఠశాలలో విద్యాబోధన ఎలా జరుగుతోందో వాకబు చేశారు. ఎంఇఓ మధుసూదన్, హెచ్ఎం లత, సీఆర్‌పీలు మస్తానయ్య, సుబ్బారావు, హరి, ఎంఐఎం కోఆర్డినేటర్ బాబు పాల్గొన్నారు.

## వరికుంటపాడులో బీఎల్ఓలతో సమీక్ష

మండల కేంద్రమైన వరికుంటపాడులో ఈనెల 11న తహశీల్దార్ మల్లికార్జున ఆధ్వర్యంలో బీఎల్ఓలతో సమీక్షా సమావేశం జరిగింది. ఓట్ల మార్పులు చేర్పుల విషయంలో క్షేత్రస్థాయిలో అన్ని పరిశీలనలు జరిగిన తర్వాతనే అప్రూవల్ ఇవ్వాలని, ఓట్ల నమోదులో పారదర్శకత పాటించాలని, విధుల్లో అలసత్వం ఉండరాదని బీఎల్ఓలకు సూచించారు.

## చేజర్లలో పంటల పరిశీలన

ఈనెల 11న అధికారులు చేజర్ల మండలంలోని పలు గ్రామాల్లో తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలిచ్చారు. ఏడీఏ మారుతీదేవి, వ్యవసాయశాఖ అధికారిణి శైలజాకుమారి, శాస్త్రవేత్త నాయక్, మండల వ్యవసాయ శాఖాధికారి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## చెర్లోపాళెంలో రైతులకు సబ్సిడీ వరి విత్తనాలు

ఇటీవల మిచౌంగ్ తుఫాన్‌కు నష్టపోయిన రైతులకు ఈనెల 11న కోవూరు మండలంలోని చెర్లోపల్లి రైతుభరోసా కేంద్రంలో కెఎన్ఎం 1638 రకం వరి విత్తనాలను 80శాతం సబ్సిడీతో అందజేశారు. కోవూరు మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఎంఏఓ ఇందిరావతి పాల్గొన్నారు.

## వేగూరులో పశువిజ్ఞాన బడి

కోవూరు మండలంలోని వేగూరు పశువైద్యశాలలో ఈనెల 11న పశువైద్యాధికారి డాక్టర్ షబానా ఆధ్వర్యంలో పాడిరైతులకు పశువిజ్ఞాన బడిని నిర్వహించి, పాడి పశువులకు వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పాడిరైతులకు ఏమైనా సమస్యలుంటే పశుసంవర్థకశాఖ వారికి తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు.

## కొత్తూరులో దివ్యాంగుల దినోత్సవం

ఇందుకూరుపేట మండలంలోని కొత్తూరు జడ్పీ హైస్కూల్‌లోని భవిత సెంటర్‌లో ఈనెల 11న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఎంఇఓ నాయక్, వైకాపా నాయకుడు కైలాసం శ్రీనివాసులురెడ్డి, దివ్యాంగుల పిల్లలు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటపాటలు నిర్వహించి విజేతలకు బహుమతులిచ్చారు.

## 'ఉపాధి హామీ' పథకంలో..
# ఆంధ్రకు ఎన్ని పనిదినాలు కేటాయించారు?

**- రాజ్యసభలో వీపీఆర్ ప్రశ్న**



గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నైపుణ్యం లేని కార్మికులకు సంవత్సరాల వారీగా ఎన్ని రోజులు పని కల్పించారు?.. ఈ పథకం కింద మహిళల భాగస్వామ్యం ఎంత?.. అని ఈనెల 13న రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజ్యసభలో ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఆ పథకంలో మహిళల భాగస్వామ్యం 40 శాతం కూడా దాటలేదనేది వాస్తవమేనా? అలా అయితే అందుకు గల కారణాలేమిటి?.. అని కూడా ఆయన అడిగారు. అందుకు, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయమంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ, ఉపాధి హామీ పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2018-19 సంవత్సరంలో 24.66 కోట్ల పని దినాలు, 2019-20లో 20.02 కోట్ల పనిదినాలు, 2020-21లో 25.94 కోట్ల పనిదినాలు, 2021-22లో 24.17 కోట్ల పనిదినాలు కల్పించామన్నారు. 2022-23 సంవత్సరానికి గాను 23.96 కోట్ల పనిదినాలు కల్పించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ పథకంలో మహిళల భాగస్వామ్య రేటు 40 శాతం కంటే అధికంగానే ఉందన్నారు. ఉపాధి హామీ పథకంలో మహిళల భాగస్వామ్యం 2018-19లో 59.90 శాతం, 2019-20లో 60.07 శాతం, 2020-21లో 57.26శాతం, 2021-22లో 57.82 శాతంగా ఉందన్నారు, ప్రస్తుతం 2022-23లో 60.51 శాతంగా నమోదైందని వివరించారు.



తిరుపతిలోని తాజ్ హోటల్‌లో ఈనెల 13న శ్రీసిటీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని రేణిగుంట విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ ఛైర్మన్, తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి.

# ఢిల్లీలో టీటీడీ స్థానిక సలహామండలి సమావేశం



టీటీడీ ఉత్తరభారతదేశ ఆలయాల స్థానిక సలహా మండలి-న్యూఢిల్లీ అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఈనెల 12న ఢిల్లీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సలహామండలి సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 17వ తేది నుంచి ప్రారంభమయ్యే ధనుర్మాసం సందర్భంగా టీటీడీ ఆలయాల్లో నిర్వహించే వివిధ కార్యక్రమాలపై ఆమె ప్రత్యేక పూజలు, కొత్త సంవత్సర వేడుకలు, అనంతరం వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా ఉత్తర భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న టీటీడీ ఆలయాల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై ఆమె చర్చించారు. ఈ కార్యక్రమాలు పూర్తిగా విరాళాల ద్వారానే నిర్వహించాలని, టీటీడీ నిధులు వినియోగించకూడదని నిర్ణయించారు. గత ఏడాది నిర్వహించిన కార్యక్రమాలపై కూడా ఆమె సమీక్షించి, మండలి సభ్యుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు.





# తుఫాన్ నష్టాలను పరిశీలించిన కేంద్రబృందం

మిచౌంగ్ తుఫాన్, భారీవర్షాలతో ఇటీవల భారీగా నష్టపోయిన పంటలను పరిశీలించేందుకు కేంద్రబృందం ఈనెల 14న నెల్లూరుజిల్లాకు వచ్చింది. ఈ సందర్భంగా కేంద్రబృందానికి జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, ఆర్డీఓ మలోల స్వాగతం పలికారు. కోవూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పండ్లతోటలను, తమలపాకు తోటలను, వరిపొలాలను కేంద్ర బృందం సభ్యులు రాజేంద్రరత్ను, విక్రమ్ సింగ్‌లు పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి కష్టనష్టాలను తెలుసుకున్నారు. ఇనమడుగు గ్రామంలో సురేంద్రరెడ్డి పొలంలో తుఫాన్‌కు దెబ్బతిన్న తమలపాకు తోటను పరిశీలించి, తుఫాన్‌తో జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. ఆశం అనే రైతుకు చెందిన అరటితోటలను పరిశీలించి, తోటంతా పెనుగాలులకు ధ్వంసం కావడాన్ని చూశారు. ఈ సందర్భంగా రైతులు వారికి జరిగిన నష్టాలను కేంద్రబృందానికి వివరించారు. అనంతరం నెల్లూరు కలెక్టరేట్ ప్రాంగణంలోని తిక్కన భవన్‌లో ఏర్పాటు చేసిన తుఫాన్ నష్టాల ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృందం పరిశీలించింది.

## శ్రీసిటీలో 16న.. మరో విశిష్ట కార్యక్రమం..
# తరిగొండ వెంగమాంబ భక్తిసాహిత్య స్వరాంజలి



శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్యవేదిక 'శ్రీవాణి' ఆధ్వర్యంలో మరో విలక్షణమైన సాహిత్య-సంగీత కార్యక్రమానికి రూపకల్పన చేశారు. డిసెంబరు 16వ తేది శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి శ్రీసిటీ బిజినెస్ సెంటర్ ప్రాంగణంలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ భక్తి సాహిత్య స్వరాంజలి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కలియుగ ప్రత్యక్షదైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తురాలైన తరిగొండ వెంగమాంబ జీవిత విశేషాలను, శ్రీవారిపై అనన్యభక్తితో ఆమె రచించిన గేయాలు, పద్యాలు, యక్షగానాల విశిష్టతలను ఈ సందర్భంగా టీటీడీ శ్వేత-మాజీ డైరెక్టర్ భూమన్ వివరిస్తారని నిర్వాహకులు తెలిపారు. టీటీడీ ఎస్వీబీసీ ఛానల్ ఛైర్మన్, సంగీత సాహిత్య సరస్వతి డా. సాయికృష్ణ యాచేంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాన సహిత స్వరాంజలి ఉంటుందని, శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ మాజీ వైస్‌చాన్సలర్ ఆచార్య భూమన కుసుమకుమారి తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.



## కావలిలో..
# 'జగన్నాథ రథయాత్ర'

కావలి పట్టణంలో ఈనెల 16వ తేదిన పెద్దఎత్తున జగన్నాథ రథయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు రథయాత్ర ప్రారంభం కానుంది. ఇస్కాన్ మందిరం అధ్యక్షుడు శుకదేవస్వామి ఆధ్వర్యంలో రథయాత్ర కన్నులపండువగా నిర్వహించనున్నారు. ముందస్తు సన్నాహక కార్యక్రమంలో భాగంగా ఈనెల 13న రథయాత్ర వాహనంతో పట్టణ వీధుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రథయాత్ర నిర్వాహక కమిటీ ప్రతినిధులు నల్లూరు రవి, డాక్టర్ మాధవరెడ్డి, రమేష్‌రెడ్డి, గోపీకృష్ణ, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న బీఎంఆర్



పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని, బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఈనెల 13న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన మహాధర్నాలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు (బీఎంఆర్) పాల్గొన్నారు. ఎంతోకాలంగా బీసీలు ఎలాంటి ప్రాతినిధ్యం లేక అభివృద్ధిలో వెనుకబడి ఉన్నారని, కేంద్రప్రభుత్వం బీసీల అభ్యున్నతికి తగు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ ఆందోళనలో బీఎంఆర్‌తో పాటు బీసీ నాయకులు ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు వీహెచ్ హనుమంతరావు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు రాజా, వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన బీసీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## 'సాగరమాల ప్రాజెక్టు'పై రాజ్యసభలో బీఎంఆర్ ప్రశ్నలు

సాగరమాల ప్రాజెక్టు ప్రభావంతో మత్స్యకారుల జీవనోపాధి కోల్పోవడంపై రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు ఈనెల 12న రాజ్యసభలో పలు ప్రశ్నలు సంధించారు. సాగరమాల ప్రాజెక్ట్ కారణంగా మత్స్యకారులు, ఇతర సంబంధిత వర్గాల నిరుద్యోగం-జీవనోపాధి నష్టాన్ని పరిశీలించడానికి ప్రభుత్వం ఏదైనా నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిందా?.. అని ఆయన ప్రశ్నించారు. అందుకు ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి శర్బానంద సోనోవాల్ సమాధానం ఇస్తూ సంబంధిత ప్రాజెక్ట్ ప్రతిపాదకులు సామాజిక మరియు పర్యావరణ ప్రభావ మదింపు నివేదికను తయారుచేయడమే కాక, ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క ప్రభావాన్ని అంచనా వేయబడుతుందని తెలిపారు.

# ఫలించిన పాతికేళ్ళ నిరీక్షణ

కాంట్రాక్ట్ లెక్చరర్ల గత 25సంవత్సరాల నిరీక్షణ ఎట్టకేలకు ఫలించింది. ఈనెల 13న కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణకు సంబంధించిన ఉత్తర్వులు ఇవ్వడానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆ మేరకు జీవో గైడ్‌లైన్స్ ఉత్తర్వులు రావడంతో లెక్చరర్లలో సంతోషం వెల్లువెత్తింది. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ నుంచి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కాకర్ల వెంకట్రామిరెడ్డి ఆ ఉత్తర్వులను అందుకున్నారు. ఇక వీలైనంత త్వరగా రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తిచేసి లెక్చరర్లు అందరికి పోస్టింగ్‌లు ఇవ్వాలని వారు కోరగా, త్వరగానే వాటిని పూర్తిచేస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ హామీ ఇచ్చారని పర్వతరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

Edited, Published, Printed & Owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Magunta Layout, NELLORE-3.
Cell: 9866314741. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Managing Editor : T.BHARATHI REDDY, Sub-Editor : MADDURU SRINIVASULU. e-mail: lawyerpatrika@gmail.com